Follow: @ANNTELUGU

02-01-2025

ANN తెలుగు

# మహా పత్రిక

గురువారం, హైదరాబాద్ | సంపుటి- 22 | సంచిక- 32 | పేజీలు-08 | వెల-రూ.6

PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM



## కొత్త సంప్రదాయానికి సీఎం రేవంత్ శ్రీకారం

**మంత్రులకు ఫోన్ చేసిన సీఎం**

స్వయంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు

నేతలకు, కార్యకర్తలకు శుభాకాంక్షలు చెప్పిన సీఎం

రెండోసారి గెలిస్తేనే అసలైన నాయకులవుతారు – నేతలకు సూచించిన సీఎం

వివరాలు 3లో

**బిగ్ బైట్**

### నేటి నుండి ఈడీ యాక్షన్

- ఫార్ములా కారుపై ఎ2 అర్వింద్ కుమార్ విచారణ
- రేపు బిఎల్ఎన్ రెడ్డి, 7న కేటీఆర్

03

### నేడే మహేష్ రాజమౌళి మూవీ ప్రారంభం



- ఈనెలలోనే ఫస్ట్ షెడ్యూల్
- సైలెంట్‌గా ప్రారంభిస్తున్న జక్కన్న

02

### సీఎం న్యూ ఇయర్ గిఫ్ట్



- శామీర్ పేట్, మేడ్చల్ కు మెట్రో
- డీపీఆర్‌లను సిద్ధం చేయాలని హెచ్ఏఎంఎల్ కు ఆదేశం
- కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాల జాయింట్ వెంచర్ ప్రాజెక్టుగా రూపొందించాలన్న సీఎం

02

## తరం మారింది

- ఇప్పటినుండి పుట్టేటోళ్ళంతా.. వేరే లెవెల్
- 22వ శతాబ్దాన్ని చూసే తరం ఇదే
- ప్రతీ పదిహేనేళ్లకు కొత్త తరంగా లెక్కింపు
- ఇక జెన్ బీటా తరం.. అడ్వాన్స్ డ్ వెర్షన్



**మహా:** కొత్త ఏడాది వచ్చేసింది.. ప్రపంచ మంతా సంబరాలు జరుపుకున్నది. మిగతా సందర్భాలతో పోలిస్తే ఈ ఏడాది మరింత స్పెషల్ గా నిలవనుంది. ఎందుకంటే 2025లో తరం మారింది, కొత్త తరానికి స్వాగతం పలికిందీ సంవత్సరం.

మిగతా 2లో

# కొత్త ఆశలు





“ రాజకీయాల్లో ఎవరి లెక్కలు వారికుంటాయి. 2025పై ప్రధాన రాజకీయపార్టీలకు ఎన్నో ఆశలు. మరెన్నో ప్రణాళికలు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కరుణిస్తే పదవుల జడివాన కురుస్తుందని నేతలు, కార్యకర్తలు ఎదురుచూస్తుండగా, కమలం పార్టీ కొత్త అధ్యక్షుడి నియామకం నుండి కొత్త ప్రణాళికలు అమలుచేయనుంది. ఇక గులాబీపార్టీని టాప్ గేర్ లోకి తీసుకొచ్చేందుకు గులాబీదళపతి కేసీఆర్ వ్యూహరచన చేశారు. స్థానిక ఎన్నికల సవాళ్ళు మూడుపార్టీల ముందుండగా, ఈ ఏడాది ఎవరిని మురిపిస్తుందో.. మరిపిస్తుందో చూడాలి.

- మహా, హైదరాబాద్

### రేవంతే అండగా.. పదవుల పండుగ



**ఫిబ్రవరిలో మంత్రివర్గ విస్తరణ**

త్వరలో 30మందికి నామినేటెడ్ పదవులు

సంక్రాంతి తర్వాత పరిషత్, పంచాయతీ ఎన్నికలు

పిసిసి చీఫ్ మహేష్ టీమ్ కూడా రెడీ

కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు 2025పండుగ కానుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వానికి ఈ ఏడాది ఎదురులేని పరిస్థితులు కనిపిస్తుండగా, మంత్రివర్గ విస్తరణ నుండి స్థానిక ఎన్నికల దాకా ఈ ఏడాది పదవులే పదవులు దక్కనున్నాయి. ముందుగా జిల్లాపరిషత్, మండల పరిషత్, గ్రామపంచాయతీ ఎన్నికలు జరగనుండగా, ఆ తర్వాత మునిసిపాలిటీలకు జరగనున్నాయి. ఇక మరో 30మందికి కార్పోరేషన్ చైర్మన్ పదవులు దక్కబోతున్నాయి. రాష్ట్ర కార్యవర్గంతో పాటు జిల్లా పార్టీ అధ్యక్షులను నియమించి పార్టీని సంస్థాగతంలో పటిష్టం చేయనున్నారు. రాజకీయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎదురులేని వాతావరణం కనబడుతుండగా,

మిగతా 2లో

### కమలం ఆశలన్నీ కొత్తగా...



**2025లో అంతా కొత్తగా...**

రాష్ట్ర అధ్యక్షుడితో పాటు పూర్తిగా కొత్త రక్తం

స్థానిక ఎన్నికల్లో సత్తా కోసం ప్రణాళికలు

నూతన సంవత్సరంలో నూతన ఆలోచనలతో వెళ్ళేందుకు బీజేపీ సన్నద్ధమవుతోంది. త్వరలోనే పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా కొత్త నేత బాధ్యతలు చేపట్టడం, వెనువెంటనే జిల్లా కమిటీలను నియమించడంతో పాటు గడచిన ఏడాది జరిగిన అనుభవాలను దృష్టిలో పెట్టుకుని కొత్త తరహాలో పార్టీని ముందుకు తీసుకు వెళ్ళేందుకు కాషాయాధిపతులు సన్నద్ధమవుతున్నారు. 204 బీజేపీకి మొదటి ఆరు మాసాలు కొంత కలిసి చ్చినప్పటికీ చివరి ఆరు మాసాలు నామమాత్రపు పనితీరును కనబరిచింది. పార్టీ శ్రేణుల్లో ఎప్పటి కప్పుడు జోష్ నింపడంలో నాయకత్వం విఫలమైందన్న విమర్శలు జోరుగా వచ్చాయి. అదే విధంగా వెళ్ళపై లెక్కబెట్టే స్థాయిలోనే నేతలు పార్టీ కార్యక్రమాల్లో పాల్గొన్నారన్న అపప్రదను కమలం పార్టీ మూట కట్టుకుంది.

మిగతా 2లో

### కేసీఆర్ బిగ్ ప్లానింగ్



**కొత్త అధ్యక్షుడు.. నూతన ఇన్ ఛార్జిలు**

సవాళ్ళు ధీటుగా ఎదుర్కొనే వ్యూహాలు

ఏప్రిల్ లో భారీ బహిరంగసభకు ప్లాన్

కారుపార్టీని టాప్ గేర్ లోకి తీసుకెళ్ళేందుకు కేసీఆర్ బిగ్ ప్లాన్ లో ఉన్నారు. సవాళ్ళు ఎదుర్కోవడం కేసీఆర్ కు మామూలే. తిరిగి కారును షెడ్డునుండి హైవేమీదికి ఫుల్ కండీషన్ లో ఎక్కిస్తారన్న విశ్వాసం క్యాడర్ లో ఉంది. ఇప్పటికే కవిత అరెస్ట్ , త్వరలో కేటీఆర్ అరెస్ట్ ప్రచారం నేపథ్యంలో క్యాడర్ లో కొంత ఇబ్బంది ఉన్నా.. ఇలాంటి ప్రభావం పడకుండా క్యాడర్ కు ఎప్పటికపుడు ధైర్యం నూరిపోస్తూ యాక్టివ్ గా ఉంచుతున్నారు.

మిగతా 2లో

**బంగారం ధరలు**

| | |
|---|---|
| 24 క్యారెట్ | 78,000 |
| 22 క్యారెట్ | 71,500 |
| సిల్వర్ (కేజీ) | 90,500 |

**స్టాక్ మార్కెట్**

| | |
|---|---|
| సెన్సెక్స్ ↗ | 78,507.41 |
| నిఫ్టీ ↗ | 23,742.52 |

**ఈరోజు గుడ్డు ధరలు**

| | 1 పీస్ ₹ | ట్రే |
|---|---|---|
| ఎన్ఈసీసీ గుడ్డు ధర | 5.5 | 165 |
| హోల్ సేల్ గుడ్డు ధర | 5.5 | 165 |
| రిటైల్ గుడ్డు ధర | 5.83 | 174.09 |

**ఈరోజు చికెన్ ధరలు**

| | చికెన్ | స్కిన్ లెస్ | బోన్ లెస్ |
|---|---|---|---|
| 1 కేజీ రిటైల్ ధర ₹ | 180 | 220 | 230 |
| హోల్ సేల్ ధర ₹ | 160 | 200 | 210 |

## అదో లొట్టపీసు కేసు





**ఫార్ములా ఈ రేస్ కేసుపై కేటీఆర్ కీలక వ్యాఖ్యలు**

నాపై కేసు పెడితే రేవంత్ పై కూడా పెట్టాలి

నన్ను ఏదో రకంగా జైలుకు పంపాలన్నది రేవంత్ ప్లాన్

ఐదు సార్లు విఫలమయ్యారు, ఇది ఆరో ప్లాన్

**హైదరాబాద్, మహా :** ఫార్ములా ఈ రేసు కేసుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. బుధవారం మీడియాతో కేటీఆర్ మాట్లాడుతూ.. ఫార్ములా ఈరేస్ కేసులో తెలంగాణ హైకోర్టులో ఏ తీర్పు వస్తుందో చూద్దామన్నారు. ఇందులో అవినీతే లేనప్పుడు.. కేసు ఎక్కడది అని ప్రశ్నించారు.

మిగతా 2లో

## ఉపసభాపతిగా పద్మావతి?

**హైకమాండ్ వద్ద కీలక చర్చ.. నల్లగొండ నుండి రేసులో నలుగురు**

మంత్రి పదవి ఆశిస్తున్న రాజగోపాల్ రెడ్డి, బాలూనాయక్, ఐలయ్య

రాజగోపాల్ రెడ్డి కోసం కీలక నేతల పట్టు



**హైదరాబాద్, మహా:** నల్లగొండ జిల్లాకు మరో పదవి ఖరారైందా? డిప్యూటీ స్పీకర్ గా కోదాడ ఎమ్మెల్యే, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సతీమణి పద్మావతి పేరు హైకమాండ్ పరిశీలనలో ఉందా? పలుమార్లు దీనిపై చర్చ జరిగిందా? అన్నీ అనుకూలిస్తే ఉపసభాపతిగా పద్మాతి పేరును అధిష్టానం ఖరారుచేస్తుందా? కాంగ్రెస్ లో భర్తీకాని పదవులపై రకరకాల చర్చలు జరుగుతున్నాయి. కాంగ్రెస్ లో పదవులపై ఏకాభిప్రాయం రాకపోవడం వల్ల గత కొద్దిమాసాలుగా మంత్రివర్గ విస్తరణ అంతకంత కూ వాయిదా పడుతోంది. ప్రస్తుతం ఆరు మంత్రివర్గ ఖాళీలే కాకుండా ఉపసభాపతి, చీఫ్ విప్ వంటి పదవులు కూడా ఖాళీగా ఉన్నాయి. నల్లగొండ జిల్లా నుండి ప్రస్తుతం ఇద్దరు మంత్రులు ఉండగా, మరో నలుగురు మంత్రి పదవుల కోసం గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు.

మిగతా 2లో

## ఫూటుగా తాగి పోలీసులకు చిక్కారు


**రికార్డు స్థాయిలో డ్రంకెన్ డ్రైవ్ కేసులు**

హైదరాబాద్ నగరంలో రికార్డు స్థాయిలో 1184 కేసులు

**హైదరాబాద్, మహా :** న్యూ ఇయర్ సందర్భంగా హైదరాబాద్ నగరంలో భారీగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదయ్యాయి. ఫూటుగా తాగిన పలువురు వాహనాలతో రోడ్లపైకి వచ్చి పోలీసులకు చిక్కారు. మంగళవారం రాత్రి 8 గంటల నుంచి బుధవారం ఉదయం 7 గంటల వరకు పోలీసులు డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు.

మిగతా 2లో





### పిఠాపురానికి ఏం చేశానంటే!

- ఇదీ పవన్ కళ్యాణ్ నిజాయితీ
- సమగ్ర అభివృద్ధి నివేదిక-2024 పేరిట రిపోర్టు విడుదల

వివరాలు 3లో

# విదేశీ పర్యటనకు సీఎం రేవంత్ రెడ్డి

**15 నుండి 24 వరకు విదేశాల్లోనే.. సంక్రాంతి తర్వాత ఆస్ట్రేలియాకు..**

**స్పోర్ట్స్ యూనివర్శిటీపై స్టడీ.. 21 నుండి దావోస్ లో పెట్టుబడుల వేట**



**హైదరాబాద్, మహా:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 15 నుంచి విదేశీ పర్యటనకు వెళ్లనున్నారు. ఆస్ట్రేలియా, సింగపూర్, స్విట్జర్లాండ్‌లో రేవంత్ బృందం పర్యటించనుంది. స్విట్జర్లాండ్‌లోని దావోస్ వేదికగా ఈ నెల 20 నుంచి 24 వరకు 5 రోజుల పాటు ప్రపంచ ఆర్థిక వేదిక 55వ వార్షిక సదస్సు జరగనుంది. ఈ నేపథ్యంలో జనవరి 21 నుంచి 23 వరకూ సీఎం రేవంత్‌తో పాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రంజన్, ఇతర ఉన్నతాధికారులు ఆ సదస్సులో పాల్గొననున్నారు. 2024లో దావోస్ పర్యటన సందర్భంగా సుమారు రూ.40వేల కోట్లకుపైగానే పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందాలను రాష్ట్ర ప్రభుత్వం వేర్వేరు కంపెనీలతో చేసుకుంది. అవి కార్యరూపం దాల్చి వేర్వేరు దశల్లో ఉన్నట్లు పరిశ్రమ వర్గాలు తెలిపారు. ప్రస్తుత దావోస్ పర్యటనలోనూ మరిన్ని పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా సీఎం బృందం ప్రణాళికలను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి దావోస్ పర్యటనకు ముందు ఆస్ట్రేలియా వెళ్లనున్నారు. ముందస్తు షెడ్యూల్ ప్రకారం ఈ నెల 13నే పర్యటనకు ఏర్పాట్లు చేయాలని భావించినా, సంక్రాంతి పండుగ తర్వాత 15న బయలుదేరే ఆలోచన చేస్తున్నారని సమాచారం. సీఎం రేవంత్ ఆస్ట్రేలియా పర్యటనలో ప్రభుత్వ సలహాదారు జితేందర్ రెడ్డి, క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేనా రెడ్డి, ఎండీ సోనీ బాల, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ తదితరులు వెళ్లనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆస్ట్రేలియాలో క్వీన్స్‌లాండ్ క్రీడా విశ్వవిద్యాలయాన్ని వీరు పరిశీలిస్తారు. ఆస్ట్రేలియాలో మూడు నాలుగు రోజుల పాటు పర్యటించిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి బృందం జనవరి 19న సింగపూర్‌కు వెళ్లనున్నట్లు తెలుస్తోంది. అక్కడ రెండు రోజుల పాటు షాపింగ్ మాల్స్‌పై క్రీడా ప్రాంగణాల నిర్మాణాలను పరిశీలిస్తారు. సింగపూర్‌లో పారిశ్రామిక వేత్తల సమావేశంలోనూ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు పాల్గొంటారు. అనంతరం దావోస్‌కు చేరుకుని ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో పాల్గొననున్నారు.

# అదో లొట్టపీసు కేసు

(మొదటి పేజీ తరువాయి)



ఏసీబీ ఎఫ్ఐఆర్ తప్పు అని వ్యాఖ్యలు చేశారు. ఈకేసులో ఈడీ ఎదుట ఈనెల 7న హాజరుపై తన లాయర్లు నిర్ణయిస్తారని తెలిపారు. ఏసీబీ కేసులో అస్సలు పస లేదని, తనకు న్యాయస్థానాలపై నమ్మకం ఉందన్నారు. ఫార్ములా ఈ కేసు లొట్టపీసు కేసు అంటూ వ్యాఖ్యలు చేశారు. "పాపం.. నన్ను ఏదో రకంగా జైలుకు పంపాలని ప్రభుత్వం చూస్తోంది. నాపై ఇది ఆరో ప్రయత్నం.. రేవంత్‌కు ఏమి దొరకటం లేదు" అంటూ సెటైర్ విసిరారు. రూ. 600 కోట్లు సంగతి అటుంచితే.. ఒక్క పైసా కూడా అవినీతి లేదన్నారు.

జడ్జి అడిగే ప్రశ్నలకు ఏజీ దగ్గర సమాధానం లేదన్నారు. గవర్నర్ అనుమతి తర్వాతే కేసు ఎఫ్ఐఆర్ నమోదు చేశామంటున్నారంటూ, నేరం జరిగినట్లు అనుమానాలున్నాయని గవర్నర్ కు పంపితే అనుమతివ్వకుండా ఏం చేస్తారన్నారు. రేసు కావాలని నేను నిర్ణయం తీసుకున్నాని, వద్దనేది రేవంత్ నిర్ణయమన్నారు. ఇద్దరి నిర్ణయాలపై క్యాబినెట్‌లో చర్చ జరగలేదన్నారు. నాపై కేసు పెడితే.. రేవంత్‌పై కూడా కేసు పెట్టాలి. రేవంత్ రెడ్డి ఒక ముఖ్యమంత్రినా? అంటూ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏసీబీ విచరణలో ఏం తేలదని, కేసులో పస ఉంటే విచారణలో ఏమైనా తేలుతుందని, అలాంటిది కేసులోనే పస లేనప్పుడు ఏదో తేలుతుందనుకోవడం భ్రమేనని వ్యాఖ్యానించారు.

**ఈ ఏడాది ఉప ఎన్నికలు రావచ్చు**

పార్టీ మారిన ఎమ్మెల్యేలపై వేటు పడటం ఖాయమన్నారు. త్వరలోనే పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత కోరుతూ సుప్రీంకోర్టుకు వెళ్తామన్నారు. రీజినల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్) టెండర్లలో భారీ స్కాం జరగబోతుందని కేటీఆర్ జోస్యం చెప్పారు. దాదాపు రూ. 12 వేల స్కాం జడరగబోతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న ప్రతి స్కీంలో అవినీతి జరుగుతుందని, ఈ అవినీతి సొమ్ము అంతా ఢిల్లీకి వెళ్తుందన్నారు. పెద్ద కాంట్రాక్టర్ల నుంచి డబ్బులు వసూలు చేసేందుకు కాంగ్రెస్ పార్టీలో ప్రత్యేక వ్యవస్థ ఉందని, ప్రభుత్వం ఆదేశించడం, కలెక్షన్ లు చేయడం జరుగుతోందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో ఎన్నికలు జరిగినా, కాంగ్రెస్ ఏ మీటింగ్ పెట్టినా తెలంగాణా నుంచే డబ్బులు వెళ్తున్నాయన్నారు.

## కేటీఆర్ పిలుపు..

**కేసీఆర్‌ను తిరిగి ముఖ్యమంత్రిని చేయటానికి బీఆర్ఎస్ కార్యకర్తలు పని చేయాలని కేటీఆర్ పిలుపు నిచ్చారు. కొత్త సంవత్సరంలో బీఆర్ఎస్ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. బీఆర్ఎస్‌కు ఎదురయ్యే చిన్న, చిన్న అడ్డంకులను అధిగమించి లక్ష్యాన్ని సాధించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రం, దేశ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ ఎప్పుడూ ప్రజల పక్షానే ఉంటుందని, ప్రజల కోసమే పని చేస్తుందని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ ప్రభుత్వాన్ని ఏదుర్కోవడానికి కేసీఆర్ అవసరం లేదని, మేం సరిపోతామన్నారు. కేసీఆర్ ప్రజల్లోకి ఎప్పుడు రావాలో అప్పుడే వస్తారు, ఎవరో ఏదో అన్నారని, చెప్పారని కేసీఆర్ పని చేయరన్నారు.**

# తరం మారింది



(మొదటి పేజీ తరువాయి)

ఈ ఏడాది నుంచి 2039 వరకు పుట్టిన వారు 'జెన్ బీటా' తరానికి చెందిన వారు. 21 వ శతాబ్దానికి గుడ్ బై చెప్పి 22 వ శతాబ్దానికి స్వాగతం పలికే తరమిది. 2035 నాటికి ప్రపంచ జనాభాలో 16 శాతం జెన్ బీటా తరం పిల్లలే ఉంటారని అంచనా. కృత్రిమ మేధ ప్రపంచాన్ని ఏలే రోజులకు ఈ తరం సాక్ష్యంగా నిలవబోతోంది. వీరి జీవితాలలో టెక్నాలజీ ప్రధాన పాత్ర పోషించనుందని నిపుణులు చెబుతున్నారు. మిగతా తరాలతో పోలిస్తే జెన్ బీటా తరం పూర్తిగా అడ్వాన్స్డ్ గా ఉంటుందని వివరించారు. ఈ తరంలో మిలీనియల్స్ తరంలో చిన్న వారికి పుట్టే పిల్లలు, జెన్ జెడ్ తరంలో పెద్ద వారికి పుట్టే పిల్లలు ఉంటారు. కాగా, ప్రతీ పదిహేనేళ్లకు ఓ కొత్త తరంగా నిపుణులు లెక్కిస్తున్నారు.

**ఈ లెక్కన ఎప్పుడు ఏ తరం..**

- 2013 నుంచి 2024 మధ్య కాలంలో పుట్టిన వారు జనరేషన్ ఆల్ఫా (జెన్ ఆల్ఫా)
- 1997 నుంచి 2012 మధ్య పుట్టిన వారు జనరేషన్ జడ్ (జెన్ జెడ్)
- 1981 నుంచి 1996 మధ్య జన్మించిన వారు మిలీనియల్స్
- 1980 నుంచి 1965 మధ్య పుట్టిన వారు జనరేషన్ ఎక్స్ (జెన్ ఎక్స్)
- 1946 నుంచి 1964 మధ్య జన్మించిన వారు బేబీ బూమర్స్
- 1928 నుంచి 1945 తరం సైలెంట్ జనరేషన్
- 1922 నుంచి 1927 తరం గ్రేటెస్ట్ జనరేషన్

# సీఎం న్యూ ఇయర్ గిఫ్ట్

**హైదరాబాద్, మహా :** శర వేగంగా విస్తరిస్తున్న హైదరాబాద్ కు వీలైనన్ని ఎక్కువ సదుపాయాలను కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు నిర్ణయాలను తీసుకుంటుంది. తాజాగా షామీర్ పేట్, మేడ్చల్ వరకు హైదరాబాద్ మెట్రోను పొడిగించాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించారు. ఇందుకు సంబంధించి డీపీఆర్‌ను సిద్ధం చేయవలసిందిగా సీఎం ఆదేశించినట్లు హెచ్ఏఎంఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. ప్యారడైజ్ మేడ్చల్ (23 కిలోమీటర్లు), జేబీఎస్ శామీర్ పేట్ (22 కిలోమీటర్లు) మెట్రో కారిడార్లకు డీపీఆర్‌ల తయారీకి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు. మెట్రో రైల్ ఫేజ్ 2 'బి'లో భాగంగా కేంద్ర ప్రభుత్వ అనుమతికి పంపించవలసిందిగా హెచ్ఏఎంఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డిని సీఎం ఆదేశించారు. కాగా, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దానకిషోర్, హెచ్ఏఎంఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డితో ఈ రెండు కారిడార్లకు డీపీఆర్ తయారీ విషయంలో చర్చించి ముఖ్యమంత్రి ఈ కీలకమైన నిర్ణయం తీసుకున్నారు.

ప్యారడైజ్ మెట్రో స్టేషన్ నుండి తాడ్‌బన్, బోయినపల్లి, సుచిత్ర సర్కిల్, కొంపల్లి, గుండ్లపోచంపల్లి, కండ్లకోయ, ఓఆర్ఆర్ ఎగ్జిట్ మీదుగా మేడ్చల్‌కు దాదాపు 23 కిలోమీటర్ల కారిడార్ ఉంటుంది. అదే విధంగా జేబీఎస్ మెట్రో స్టేషన్ నుండి విక్రంపురి, కార్ఖానా, తిరుమలగిరి, లోతుకుంట, ఆల్వాల్, బొల్లారం, హకీంపేట్, తూముకుంట, ఓఆర్ఆర్ ఎగ్జిట్ మీదుగా శామీర్ పేట్ కు 22 కిలోమీటర్ల పొడవునా ఈ కారిడార్ విస్తరించి ఉంటుందని తాజాగా జరిగిన భేటీలో ముఖ్యమంత్రికి మెట్రో ఎండీ వివరించారు. గతంలో మల్కాజ్ గిరి ఎంపీగా ఈ ప్రాంతం ట్రాఫిక్ సమస్యలపై, ఈ కారిడార్‌ల రూట్ మ్యాప్‌లపై తనకు మంచి అవగాహన ఉందని, అయినా రూట్ మ్యాప్ విషయంలో ప్రస్తుత మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్‌కు కూడా వివరించి ఆయన సూచనలు, సలహాలను కూడా తీసుకోవలసిందిగా మెట్రో ఎండీని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ఆదేశించారు. డీపీఆర్ తయారీని 3 నెలల్లో పూర్తి చేసి రాష్ట్ర ప్రభుత్వ అనుమతి తీసుకోవాలని సీఎం సూచించినట్టు ఎండీ చెప్పారు. మెట్రో ఫేజ్ 2 'ఏ' భాగంలాగే 'బి' భాగాన్ని కూడా కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల జాయింట్ వెంచర్ ప్రాజెక్టుగా రూపొందించాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్టు మెట్రో ఎండీ తెలిపారు. ఈ ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వ అనుమతికి పంపించాలని ముఖ్యమంత్రి ఆదేశించారని, ఈ మేరకు వెంటనే డీపీఆర్ మరియు ఇతర అనుబంధ డాక్యుమెంట్ ల తయారీ చేపడుతున్నట్టు మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి వివరించారు.



## వైన్ షాపులో దొంగతనానికి వచ్చి తాగి నిద్రపోయాడు

**నార్సింగిలో వైన్ షాపులో దూరిన దొంగ**

**మద్యం బాటిళ్లు చూసి ఆగలేక ఫుల్లుగా తాగేసిన వైనం**

**మరుసటి రోజు ఉదయం దుకాణదారు కంటపడిన దొంగ**

**హైదరాబాద్, మహా:** హైదరాబాద్ శివారు ప్రాంతం నార్సింగిలో ఆసక్తికర ఘటన జరిగింది. వైన్ షాపులో చోరీకి వచ్చిన ఓ దొంగ మద్యం తాగి అక్కడే పడిపోయి, చివరికి కటకటాల్లోకి చేరాడు. మెదక్ జిల్లా నార్సింగిలో కనకదుర్గ వైన్ షాపు యజమాని పర్శా గౌడ్ ఆదివారం రాత్రి దుకాణం మూసేసి ఇంటికి వెళ్లాడు. ఓ దొంగ షాపు పైకప్పుకు ఉన్న రేకులను తొలగించి లోపలికి చొరబడ్డాడు. అక్కడున్న డబ్బును తనతో తెచ్చుకున్న బ్యాగులో సర్దుకున్నాడు. అక్కడున్న మందు బాటిళ్లను కూడా బ్యాగులో పెట్టుకున్నాడు. షాపులో ఉన్న మందుబాటిళ్లను చూసి ఆగలేకపోయిన ఆ దొంగ... ఫుల్లుగా తాగేసి అక్కడే పడిపోయాడు. మరుసటిరోజు ఉదయం షాపు ఓనరు వచ్చి దుకాణం తెరిచి చూడగా... ఓ వ్యక్తి నేలపై పడిపోయిన స్థితిలో కనిపించాడు. వెంటనే ఆయన నార్సింగి పోలీసులకు సమాచారం అందించాడు. పోలీసులు వచ్చి ఆ దొంగను తట్టి లేపారు. ఎదురుగా పోలీసులు కనిపించే సరికి ఆ దొంగ దిగ్భ్రాంతికి గురయ్యాడు. ఆ దొంగను అదుపులోకి తీసుకున్న పోలీసులు... మొదట ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని ఆ దొంగను అరెస్ట్ చేశారు.

## ఉపసభాపతిగా పద్మావతి?



(మొదటి పేజీ తరువాయి)

ఎఐసిసి ప్రధానకార్యదర్శిగా, సిడబ్ల్యుసి సభ్యునిగా ఉన్న ఉత్తమ్ కుమార్ రెడ్డి రాష్ట్ర కేబినెట్ లో కీలకమైన నీటిపారుదలశాఖతో పాటు పౌరసరఫరాల శాఖ నిర్వహిస్తున్నారు. మరో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి రోడ్లుభవనాల శాఖ చూస్తున్నారు. నల్లగొండకు కేబినెట్ లో కీలక శాఖలు ఉండగా, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మంత్రి పదవికి గట్టి పట్టు పడుతున్నారు. భువనగిరి లోక్ సభ ఎన్నికల సమయంలో ఎంపీని గెలిపించండి.. మీకోసం అధిష్టానం వద్ద నేను ప్రయత్నిస్తా అని సీఎం భరోసాఇచ్చినట్లు పార్టీవర్గాలు చెప్పుకుంటున్నాయి. సీఎం కు హామీనిచ్చినట్లుగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చామలకిరణ్ గెలుపులో కీలకపాత్ర పోషించారు. అయితే నల్లగొండ, ఖమ్మం జిల్లాల్లో పదవుల పంపకం ఏ పార్టీకైనా, ఏ ముఖ్యమంత్రికైనా పెద్ద సవాల్. కాంగ్రెస్ లో అది చాలా క్లిష్టంగా ఉంటుంది. ఈ నేపథ్యంలో నల్లగొండ పదవుల వ్యవహారంపై అధిష్టానం వద్ద పలుమార్లు చర్చలు జరిగి ఏకాభిప్రాయం రానట్లు తెలిసింది. అయితే ఉపసభాపతి విషయంలో పెద్దలు సానుకూలంగా ఉన్నట్లు చెబుతున్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవిస్తే ఉపసభాపతిగా పద్మావతిని నియమిస్తారా? లేక నల్లగొండ జిల్లాలో ఎవరికి పదవులు దక్కబోతున్నాయి? ప్రస్తుతం సబాపతిగా ఎస్సీ ఉన్న నేపథ్యంలో ఉపసభాపతి గా ఎస్టీని నియమిస్తారా? మహిళను నియమిస్తారా? బిసిని నియమిస్తారా? అన్నదానిపై ఇప్పటికిపుడు స్పష్టత వచ్చే అవకాశాలు లేవు. ముఖ్యమంత్రి విదేశీపర్యటన తర్వాతే ఈ అంశాలు తేలనున్నాయి. అయితే ఇప్పటికే పలుమార్లు చర్చలు జరిగిన నేపథ్యంలో రకరకాల చర్చలు పొలిటికల్ సర్కిల్స్ లో వినబడుతున్నాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేరికకు ముందు హైకమాండ్ హామీనిచ్చినట్లు చెబుతున్నారు. రాజగోపాల్ రెడ్డితో పాటు పద్మావతి ఉత్తమ్, ఎస్టీ లంబాడ కోటాలో బాలూనాయక్, బిసి కోటాలో బీర్ల ఐలయ్య ప్రయత్నాలు చేసుకుంటున్నారు. ఎవరికి రాజయోగం పట్టనుందో.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, హైకమాండ్ నిర్ణయాల మీద ఆధారపడి ఉందని విశ్లేషకులు పేర్కొంటున్నారు.



## డిసెంబర్‌లో జీఎస్టీ వసూళ్లు రూ.1.77 లక్షల కోట్లు

**వరుసగా పదో నెల రూ.1.7 లక్షల కోట్లు క్రాస్**

**గణాంకాలు వెల్లడించిన కేంద్ర ఆర్థికశాఖ**

**మహా:** జీఎస్టీ వసూళ్లు గత ఏడాది డిసెంబర్ నెలలో భారీ స్థాయిలో నమోదయ్యాయి. 2024 డిసెంబర్‌లో జీఎస్టీ వసూళ్లు రూ.1.77 లక్షల కోట్లుగా నమోదయ్యాయని ఈరోజు కేంద్ర ఆర్థిక శాఖ డేటా వెల్లడించింది. అంతకుముందు ఏడాదితో పోల్చితే 7.3 శాతం వృద్ధి నమోదైంది. 2023 డిసెంబర్‌లో జీఎస్టీ వసూళ్లు రూ.1.65 లక్షల కోట్లు నమోదయ్యాయి. సీజీఎస్టీ రూపంలో రూ.32,836 కోట్లు, ఎస్‌జీఎస్టీ రూపంలో రూ.40,499 కోట్లు వచ్చాయి. ఇంటిగ్రేటెడ్ జీఎస్టీ కింద రూ.91,200 కోట్లు, సెస్‌ల రూపంలో రూ.12,300 కోట్లు వచ్చినట్లు ఆర్థిక మంత్రిత్వ శాఖ డేటా వెల్లడించింది. ఇందులో దిగుమతులపై విధించిన పన్నుల నుంచి వచ్చిన రెవెన్యూ 4 శాతం పెరిగి రూ.44,268 కోట్లుగా ఉంది. జీఎస్టీ వసూళ్లు రూ.1.7 లక్షల కోట్లు దాటడం వరుసగా ఇది పదో నెల. మార్చి నెల నుంచి జీఎస్టీ వసూళ్లు ఈ స్థాయిని దాటుతున్నాయి. నవంబర్ నెలలో జీఎస్టీ వసూళ్లు రూ.1.82 లక్షల కోట్లు నమోదయ్యాయి. గత ఏడాది అత్యధికంగా ఏప్రిల్ నెలలో రూ.2.10 లక్షల కోట్ల జీఎస్టీ వసూళ్లు నమోదయ్యాయి.



## చైనా అధ్యక్షుడు జిన్ పింగ్ సంచలన వ్యాఖ్యలు

**తైవాన్ ను ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తున్న చైనా**

**తైవాన్ ను చైనాలో కలుపుకోవడాన్ని ఎవరూ ఆపలేరన్న జిన్ పింగ్**

**మాతృభూమిని ఏకం చేయడాన్ని ఎవరూ అడ్డుకోలేరని వ్యాఖ్య**

**మహా:** నూతన సంవత్సర వేడుకల వేళ చైనా అధ్యక్షుడు జిన్ పింగ్ చేసిన ప్రకటన ప్రపంచ వ్యాప్తంగా దుమారం రేపుతోంది. చైనా, తైవాన్ రెండూ వేర్వేరు కాదని ఆయన అన్నారు. తైవాన్ ను చైనాలో కలుపుకోవడాన్ని ఎవరూ ఆపలేరని చెప్పారు. తైవాన్ జలసంధికి ఇరువైపులా (చైనా, తైవాన్) ఉన్న చైనా ప్రజలంతా ఒకే కుటుంబమని జిన్ పింగ్ అన్నారు. మన రక్త సంబంధాలను ఎవరూ తెంచలేరని చెప్పారు. మన మాతృభూమిని ఏకం చేయడాన్ని ఎవరూ అడ్డుకోలేరని అన్నారు. అందుకే తైవాన్ చుట్టూ వైమానిక, నౌకాదళ విన్యాసాలు చేపట్టామని స్పష్టం చేశారు. ఇప్పటికే చైనా, తైవాన్ దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. తైవాన్ ను బలప్రయోగం ద్వారా ఆక్రమించుకోవడానికి చైనా ప్రయత్నాలు చేస్తోంది. గత మే నెలలో లాయ్ చింగ్ తైవాన్ అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత... ఆ దేశ ప్రాదేశిక జలాల్లో చైనా ఇప్పటి వరకు మూడు సార్లు భారీ మిలిటరీ విన్యాసాలను చేపట్టింది. వాస్తవానికి చైనా, తైవాన్ రెండు దేశాలు పరస్పర విరుద్ధమైన జీవన విధానాలను కలిగి ఉంటాయి. చైనా కమ్యూనిస్టు దేశం కాగా... తైవాన్ ప్రజాస్వామ్య దేశం.

## నేడే మహేష్ రాజమౌళి మూవీ ప్రారంభం

**ఈనెలలోనే ఫస్ట్ షెడ్యూల్.. సైలెంట్‌గా ప్రారంభిస్తున్న జక్కన్న**

(మొదటి పేజీ తరువాయి)




జనవరి 2వ తేదీ, గురువారం నాడు పూజా కార్యక్రమాలతో మహేష్ బాబు, ఎస్ఎస్ రాజమౌళి సినిమా లాంఛనంగా ప్రారంభం కానుంది. హైదరాబాద్ సిటీలోని అల్యూమినియం ఫ్యాక్టరీలో ఉదయం పది గంటలకు ఓపెనింగ్ జరుగుతుంది. సాధారణంగా తన సినిమా ఓపెనింగులకు మహేష్ బాబు హజరు కారు. మరి ఈ సినిమా కోసం వస్తారా? లేదా? అనేది చూడాలి. చిత్రసీమలో ప్రముఖులు కొందరితో పాటు సుమారు వంద మందికి పైగా హాజరయ్యే అవకాశాలు ఉన్నాయని తెలిసింది. 'ఆర్ఆర్ఆర్: రౌద్రం రణం రుధిరం' సినిమా చిత్రీకరణలో కొంత భాగం అల్యూమినియం ఫ్యాక్టరీలో చేశారు. ఆ సమయంలోను రాజమౌళి ఆఫీస్ అక్కడే ఏర్పాటు చేశారు. బాహుబలి కోసం రామోజీ ఫిలిం సిటీలో చిత్రీకరణ చేసినప్పుడు తన ఆఫీసును అక్కడే ఏర్పాటు చేశారు రాజమౌళి. ఇప్పుడు కూడా అంతే... అల్యూమినియం ఫ్యాక్టరీలో మహేష్ బాబు సినిమా షూటింగ్ కొంత చేసేలా ప్లాన్ చేస్తున్నారు. అందుకని ఆఫీస్ అక్కడ ఏర్పాటు చేశారు. సుమారు ఏడాదిగా అక్కడ ఈ సినిమా పనులు చేస్తున్నారు.

**ఫస్ట్ షెడ్యూల్ లొకేషన్ ఎక్కడ?**

సాధారణంగా న్యూ ఇయర్ వేడుకల కోసం సెలబ్రిటీలలో చాలా మంది విదేశాలు వెళుతూ ఉంటారు. అయితే... మహేష్ బాబు డిసెంబర్ 31కి మూడు నాలుగు రోజుల ముందు విదేశాల నుంచి హైదరాబాద్ వచ్చారు. సినిమా ఓపెనింగ్ ఉండడం వల్ల ఆయన వచ్చినట్లు సమాచారం అందుతోంది. పూజా కార్యక్రమాలు పూర్తి అయ్యాక మరొకసారి మహేష్ బాబు విదేశాలు వెళతారు. అయితే ఈసారి వెళ్లేది వెకేషన్ కోసం కాదు షూటింగ్ కోసమే!

## ఫూటుగా తాగి పోలీసులకు చిక్కారు

(మొదటి పేజీ తరువాయి)



డ్రంకన్ డ్రైవ్‌లో దొరికిన వారికి రూ.10 వేల జరిమానా, 6 నెలల జైలు శిక్ష, 3 నెలలు లైసెన్స్ రద్దు, రెండోసారి దొరికిన వారికి రూ.15 వేలు జరిమానా విధిస్తామని పోలీసులు హెచ్చరించినా మందుబాబులు ఏమాత్రం లెక్క చేయకుండా తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డారు. హైదరాబాద్ నగర వ్యాప్తంగా గత అర్ధరాత్రి రికార్డు స్థాయిలో 1184 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదైనట్లు పోలీసులు వెల్లడించారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్, మాదాపూర్, గచ్చిబౌలి, హైటెక్ సిటీలో పలు పబ్బులు, బార్లపై పోలీసులు ప్రత్యేక నిఘాను పెట్టారు. ఈ క్రమంలోనే నిన్న ఒక్కరోజే నగర వ్యాప్తంగా 1184 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదైనట్లు పోలీసులు తెలిపారు. ఈస్ట్ జోన్‌లో అత్యధికంగా 236 కేసులు, సౌత్ ఈస్ట్ జోన్‌లో 192, వెస్ట్ జోన్‌లో 179 కేసులు, నార్త్ జోన్‌లో 177, సౌత్ వెస్ట్ జోన్‌లో 179 కేసులు నమోదైనట్లు వెల్లడించారు. అత్యల్పంగా సెంట్రల్ జోన్‌లో 102 కేసు నమోదైనట్లు పోలీసులు తెలిపారు.

ఒక్క హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 1,184 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదయ్యాయ. రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో రికార్డయిన కేసులు దీనికి బోనస్. అక్కడ 619 కేసులు నమోదయ్యాయి. రాచకొండ పోలీసు కమిషనరేట్ పరిధిలో ఎల్బీనగర్ డివిజన్‌లో అత్యధికంగా 232, మల్కాజ్‌గిరి 230, భువనగిరి 84, మహేశ్వరం 47 కేసులు నమోదైనట్లు పోలీసులు పేర్కొన్నారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో వయస్సు రీత్యా చూసుకుంటే 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న వాళ్లు డ్రంక్ అండ్ డ్రైవ్ చేసిన కేసులు రెండే. 18 నుంచి 20 12, 21 నుంచి 30 262, 31 నుంచి 40 201, 41 నుంచి 50 109, 51 నుంచి 60 30, 61 నుంచి 70 మూడు కేసులు రకార్డయ్యాయి. తాగి టూ వీలర్లు నడిపిన వాళ్లు 526, త్రీ వీలర్లు 26, ఫోర్ వీలర్లు 64, లారీ/ట్రక్కులు నడిపిన వాళ్లు ముగ్గురు ఉన్నారు.

ఇక జిల్లా కేంద్రాలు, మండల కేంద్రాల్లోనూ పోలీసులు డ్రంకెన్ డ్రైవ్ టెస్టులు నిర్వహించారు. చాలా చోట్ల మందుతాగి వాహనాలు నడుపుతూ పోలీసులకు చిక్కారు. ఈ మేరకు మందుబాబులపై కేసులు నమోదు చేసిన పోలీసులు.. వారి వాహనాలు సీజ్ చేశారు. తాగా వాహనాలు నడపరాదని ముందు నుంచి పోలీసులు హెచ్చరించినా ఏమాత్రం లెక్క చేయకుండా పీకలదాకా తాగి వాహనాలతో రోడ్లపైకి వచ్చారు. పలు చోట్ల పోలీసులతో మందు బాబులు వాదనకు దిగారు. అర్ధరాత్రి వరకు వైన్స్ ఓపెన్ చేసి ఇప్పుడు డ్రంకెన్ డ్రైవ్ టెస్టులు చేయటమేంటని ప్రశ్నించారు. వైన్సులు, బార్ల వద్ద ప్రభుత్వమే వాహనాలు ఏర్పాటు చేసి మందుబాబులను ఇళ్లకు తీసుకెళ్తే ఈ పరిస్థితి ఉండేది కాదు కదా అని వింత వాదనను తెరపైకి తీసుకువచ్చారు. అందుకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

# కొత్త ఆశలు

రాజకీయాల్లో ఎవరి లెక్కలు వారికుంటాయి. 2025పై ప్రధాన రాజకీయపార్టీలకు ఎన్నో ఆశలు. మరెన్నో ప్రణాళికలు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కరుణిస్తే పదవుల జడివాన కురుస్తుందని నేతలు, కార్యకర్తలు ఎదురుచూస్తుండగా, కమలం పార్టీ కొత్త అధ్యక్షుడి నియామకం నుండి కొత్త ప్రణాళికలు అమలుచేయనుంది. ఇక గులాబీపార్టీని టాప్ గేర్ లోకి తీసుకొచ్చేందుకు గులాబీదళపతి కేసీఆర్ వ్యూహరచన చేశారు. స్థానిక ఎన్నికల సవాళ్ళు మూడుపార్టీల ముందుండగా, ఈ ఏడాది ఎవరిని మురిపిస్తుందో.. మరిపిస్తుందో చూడాలి.



## రేవంతే అండగా.. పదవుల పండుగ

(మొదటి పేజీ తరువాయి)

ప్రజాభిమానం పొందేందుకు మరిన్ని కార్యక్రమాలు చేపట్టేందుకు వ్యూహరచన చేశారు. ప్రస్తుతం రాష్ట్ర కేబినెట్ లో ఆరు ఖాళీలుండగా, ఇవి ఫిబ్రవరిలో భర్తీ కానున్నాయి. ఇలా వేలమందికి పదవులు కలిసిరానున్నాయి. పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ టీమ్ పై ఇప్పటికే కసరత్తు జరగ్గా, సంక్రాంతి తర్వాత పదవులు తేలనున్నాయి. 2024లో సవాళ్ళను సునాయాసంగా ఎదుర్కొని గౌరవంగా ఎదుర్కొని 2025లోకి ప్రవేశించిన కాంగ్రెస్ పార్టీ రేవంత్ ఏకపక్షంగా స్థానిక ఎన్నికల క్రతువును ముగించి పార్టీకి విజయాలు అందిస్తాడన్న ఆత్మవిశ్వాసంతో పార్టీ వర్గాలు ఉన్నాయి. ఉందిలే మంచి కాలం అంటూ కార్యకర్తలు సంబురపడుతున్నారు.




## కమలం ఆశలన్నీ కొత్తగా...

(మొదటి పేజీ తరువాయి)


కారణాలేమైనా అనుకున్న తరహాలో పార్టీ ముందుకు వెళ్ళలేకపోయిందన్న విమర్శలు జోరుగా వినిపించాయి. 2025 లో కొత్త అధ్యక్షుడి బాధ్యతలతో పార్టీలోకి కొత్త రక్తం చేరుతుందన్న ఆషాభావంతో శ్రేణులున్నాయి. అధ్యక్ష పీఠానికి పలువురు నేతలు పోటీ పడుతున్నప్పటికీ ఎవరికి పట్టం కట్టాలన్న నిర్ణయం అధిష్టానం ఎప్పుడో తీసుకుందన్న చర్చ కూడా జరుగుతోంది. పార్టీ అధ్యక్ష బాధ్యతలు తీసుకున్న తర్వాత కొత్త కార్యవర్గం కూర్పుతో పాటు జిల్లా పార్టీ బాధ్యతలతో కొంత మేర నెలకొన్న స్తబ్ధత తొలగిపోయే అవకాశాలు కనిపిస్తున్నాయి.



## కేసీఆర్ బిగ్ ప్లానింగ్


(మొదటి పేజీ తరువాయి)


ఏప్రిల్ లో భారీబహిరంగసభ నిర్వహించబోతున్నామని కేటీఆర్ ప్రకటించారు. ముందుగా ఫిబ్రవరిలో నిర్వహించాలని భావించినా, తాజా రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో ఏప్రిల్ లో వరంగల్ వేదికగా సభ నిర్వహించే యోచనలో ఉన్నారు. త్వరలో జరగనున్న స్థానిక ఎన్నికలకు కూడా నేతలు సన్నద్ధమవుతున్నారు. పార్టీ అధ్యక్షుడిగా మరోమారు కేసీఆర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకునే అవకాశాలుండగా, ఈ సందర్భంగా సంచలనాలు చోటుచేసుకునే అవకాశాలున్నాయి. మరోవైపు అసెంబ్లీ నియోజకవర్గాలకు కూడా నూతన ఇన్ ఛార్జిలను ప్రకటించే అవకాశాలున్నాయి. ఎమ్మెల్యేలు, పోటీచేసిన అభ్యర్థులు మారినచోట కొత్త ఇన్ ఛార్జిలను ప్రకటించనుండగా.. జిల్లాపార్టీ అధ్యక్షులు, రాష్ట్ర కార్యవర్గం కూడా ఏర్పడనుంది. అయితే బిఆర్ఎస్ఎల్పీని మాత్రం ఇంతవరకు నియమించలేదు. నియమిస్తారా లేదా అన్న దానిపై స్పష్టత రావాల్సి ఉంది. కారు పార్టీ 2025లో సవాళ్ళను అధిగమించి ముందుకుసాగే ధీటైన వ్యూహాన్ని గులాబీదళపతి రచించారు. ఇప్పటికే బిఆర్ఎస్ సోషల్ మీడియా టాప్ గేర్ లో దూసుకుపోతుండగా, ఇంకా మీడియా వింగ్ ను మరింత పటిష్టం చేయనున్నారు. మొత్తంగా కాంగ్రెస్ కు ధీటైన ప్రత్యామ్నాయంగా పూర్వవైభవం కోసం గులాబీపార్టీ తహతహలాడుతోంది.


అధికారం చేపట్టిన నాటి నుండి సాధించిన ప్రగతి, చేపట్టిన కార్యక్రమాల వివరాలు

పిఠాపురం MLA గా చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల వివరాలు

- పిఠాపురం సమగ్రాభివృద్ధి కోసం పిఠాపురం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ ఏర్పాటుకు నిర్ణయం తీసుకోవడం జరిగింది.
- పిఠాపురం నియోజకవర్గ ప్రజల అవసరాన్ని గుర్తించి ప్రస్తుతం ఉన్న 30 పడకల ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టి, అందుకు అవసరమైన సిబ్బంది, మౌలిక సదుపాయాల కోసం రూ. 39.75 కోట్ల అవసరమైన, వ్యయానికి ఆమోదం తెలపడం జరిగింది.
- సామాన్యులకు అందుబాటులో ఉండేలా శ్రీవారి ఆశీస్సులతో తక్కువ ఖర్చుతో పెళ్ళిళ్ళు జరిపించేందుకు వీలుగా రూ. 2 కోట్ల అంచనా వ్యయంతో TTD కళ్యాణ మండపం మంజూరు చేశారు.
- గొల్లప్రోలు త్రాగునీటి సమస్య పరిష్కారం కోసం పైప్ లైన్, మోటార్ల మరమ్మత్తుల కోసం రూ. 72 లక్షల విలువైన పనులు చేపట్టి త్రాగునీటి సమస్య పరిష్కారం దిశగా అడుగులు వేయడం జరిగింది.
- విద్యార్థులకు చదువుతో పాటుగా, క్రీడలలో ఆసక్తి పెంచేందుకు నియోజకవర్గంలోని 32 పాఠశాలలకు రెండేసి చొప్పున 25 వేల విలువ చేసే క్రీడా సామాగ్రి కిట్లను రూ. 16 లక్షల CSR నిధులతో అందించడం జరిగింది.


- ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలు అందించేలా కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కు సిబ్బంది కొరత తీర్చేందుకు ఒక సివిల్ అసిస్టెంట్ సర్జన్, మెడికల్ ఆఫీసర్, ముగ్గురు స్టాఫ్ నర్సులు, ఒక జనరల్ డ్యూటీ అటెండర్ ను నియమించడం జరిగింది. అలాగే ఎక్స్ రే యూనిట్ సమస్య తీర్చేలా నూతన ఎక్స్ రే యూనిట్ ఏర్పాటు చేయడం జరిగింది.
- పిఠాపురం R.R.B.H.R కళాశాల త్రాగునీటి సమస్య గుర్తించి ఆర్వో ప్లాంట్ మరమ్మత్తులు చేయించి త్రాగునీటి సౌకర్యం పునరుద్ధరించడం జరిగింది.
- ఎన్నో ఏళ్లుగా పెద్ద సమస్య గా మారిన గొల్లప్రోలు డంపింగ్ యార్డ్ సమస్యను పరిష్కరించేందుకు శాశ్వత పరిష్కారంగా డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేసేలా చర్యలు మొదలు పెట్టారు. తాత్కాలికంగా 1.5 ఎకరాల పరిధిలో ఉన్న డంపింగ్ యార్డ్ ను 0.25 ఎకరాకు కుదించి చుట్టుపక్కల ప్రాంతాలను శుభ్రపరచడం జరిగింది. దీని ద్వారా ఎన్నో ఏళ్లుగా మూసుకుపోయిన ప్రభుత్వ వైద్యశాలకు వెళ్ళే దారి, SC శ్మశాన వాటికకు వెళ్ళే దారి తెరచుకుంది.
- గొల్లప్రోలు PHC కి వెళ్ళే దారి అధ్వాన్నంగా ఉంది, వర్షాకాలంలో వెళ్లేందుకు రోగులు ఇబ్బంది పడుతున్న విషయం తెలిసి, రూ. 4 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణం చేయడం జరిగింది.
- 449 మంది చదువుతున్న గొల్లప్రోలు ప్రాథమికోన్నత పాఠశాలకు త్రాగునీటి సదుపాయం లేక ఇబ్బంది పడుతుండటంతో సమీపంలోని మంచినీటి బావిని గుర్తించి, రూ. 4 లక్షల CSR నిధులతో బావి నుండి పైప్ లైన్ ద్వారా నూతన R. O ప్లాంట్ ఏర్పాటు చేసి స్వచ్ఛమైన రక్షిత త్రాగునీరు అందించడం జరిగింది.
- గొల్లప్రోలులో నిమినచ్చిన MPP పాఠశాలలో కనీస వసతులు లేక పక్కన ఉన్న కళాశాల రూమ్ లో కూర్చొని చదువుతున్న విషయం తెలిసి, 1.75 లక్షల CSR నిధులతో పెండింగ్ పనులు పూర్తిచేసి విద్యార్థుల సమస్య తీర్చడం జరిగింది.
- చేబ్రోలు 70 మంది విద్యార్థినులు ఉంటున్న సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహంలో గత 20 ఏళ్లుగా త్రాగునీటి సదుపాయం లేక ఇబ్బంది పడుతున్న విషయం తెలిసి రూ. 2 లక్షల CSR నిధులతో R. O ప్లాంట్ ఏర్పాటు చేసి రక్షిత మంచినీటి సదుపాయం నిర్మించిన జరిగింది.


- గొల్లప్రోలు మహిళా కళాశాలలో రూ.1.1 లక్ష CSR నిధులతో కంప్యూటర్లు అందజేసి వారికి కంప్యూటర్ శిక్షణ అందేలా చర్యలు తీసుకున్నారు.
- తాటిపర్తి ZP హైస్కూల్ లో ప్రమాదకరంగా కరెంట్ స్థంబం ఉండి తరచుగా విద్యుత్ షాక్ కొడుతున్న విషయం తెల్సి, రూ. 65 వేల CSR నిధులతో స్థంబాన్ని వేరే చోటకి మార్చి రక్షణ ఏర్పాట్లు చేపట్టడం జరిగింది.
- తాటిపర్తి ZP హైస్కూల్ విద్యార్థినులు ప్రతీ సంవత్సరం 10 వ తరగతి పరీక్ష కేంద్రానికి వెళ్లాలంటే 15 కి.మీ ప్రయాణం చేయాల్సిన పరిస్థితి తెలిసి, ఇక పై తాటిపర్తి ZP హైస్కూల్ లోనే పరీక్ష రాసేలా పరీక్షా కేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది.
- యు కొత్తపల్లి మండలం, కాలువదొడ్డి, వెంకటరాయపురం ప్రాథమిక పాఠశాలల్లో రూ. 80 వేల CSR నిధులతో వాటర్ ప్యూరిఫయర్లు ఏర్పాటు చేయి త్రాగునీటి సమస్య పరిష్కరించడం జరిగింది.
- యు కొత్తపల్లి మండలం, నాగులపల్లి ZPHS పాఠశాలలో విద్యుత్ సమస్య పరిష్కరించేలా CSR నిధులతో విద్యుత్ సౌకర్యం కల్పించి 170 మంది విద్యార్థుల ఇబ్బంది తొలగించడం జరిగింది.
- యు కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నవజాత శిశువులను శుభ్రం చేసేందుకు, గీజర్, త్రాగునీటి సమస్య పరిష్కారం కోసం వాటర్ ప్యూరిఫయర్ రూ. 15 వేల CSR నిధులతో ఏర్పాటు చేయడం జరిగింది.




# పిఠాపురానికి ఏం చేశానంటే!

## ఇదీ పవన్ కళ్యాణ్ నిజాయితీ

### సమగ్ర అభివృద్ధి నివేదిక-2024 పేరిట రిపోర్టు విడుదల

- ప్రజలు ఎన్నుకున్న మంచి ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలని పేర్కొన్న పవన్ కల్యాణ్
- పిఠాపురం డెవలప్ మెంట్ అథారిటీతో సమగ్రమార్పుకు శ్రీకారం
- 2 కోట్ల అంచనా వ్యయంతో టీటీడీ కళ్యాణ మండపం
- రూ. 72 లక్షలతో గొల్లప్రోలులో తాగునీటి సౌకర్యం
- తానేం చేశాననే వివరాలను షేర్ చేసిన ఉప ముఖ్యమంత్రి




**పిఠాపురం, మహా:** ప్రగతి పారదర్శకత సుస్థిరత జవాబుదారీతనం నాలుగు స్తంభాలుగా ప్రజలు ఎన్నుకున్న మంచి ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాల సమాహారం అంటూ పిఠాపురం కు తానేం చేశానో ఉపముఖ్యమంత్రి, పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్ నివేదిక విడుదల చేశారు. పిఠాపురానికి నేనేం చేశానంటే.. అనే వివరాలను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సోషల్ మీడియాలో షేర్ చేశారు. తాను ఈ ఆరున్నర నెలల కాలంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను వెల్లడించారు. ప్రగతి, పారదర్శకత, సుస్థిరత, జవాబుదారీతనం నాలుగు స్తంభాలుగా ప్రజలు ఎన్నుకున్న మంచి ప్రభుత్వంలో తాను ఉండడం సంతోషంగా ఉందన్నారు. ఇక.. పిఠాపురం ఎమ్మెల్యేగా, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖ, పర్యావరణ, అటవీ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖా మంత్రిగా పవన్ కల్యాణ్ నేతృత్వంలో ఆరున్నర నెలల్లో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను 'సమగ్ర అభివృద్ధి నివేదిక 2024' పేరిట విడుదల చేశారు.

#### నిజాయితీ నిబద్ధతతో పనులు

పిఠాపురం నియోజకవర్గ అభివృద్ధి కోసం ఆరున్నర నెలల్లో తాను ఏం చేశాననే వివరాలను డిప్యూటీ సీఎం షేర్ చేశారు. పిఠాపురం డెవలప్ మెంట్ అథారిటీ ఏర్పాటుచేయడంతో పాటు రూ.39.75కోట్ల పనులకు ఆమోదం తెలిపామన్నారు. రూ.2 కోట్ల అంచనా వ్యయంతో పేదల పెళ్లిళ్ల కోసం టీటీడీ కళ్యాణ మండపం, రూ.72 లక్షలతో గొల్లప్రోలులో తాగునీటి సౌకర్యం, 32 స్కూళ్లకు క్రీడా కిట్ల పంపిణీ, సీహెచ్ సీని 100 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్, పాఠశాలలు, కాలేజీల్లో ఆర్ఓ ప్లాంట్లు సహా మరికొన్ని అభివృద్ధి పనులు చేసినట్లు చెప్పారు. గ్రామస్థాయి నుండి అతిచిన్న పనులను కూడా తాను ఎంత జాగ్రత్తగా చేపడుతానో, సామాన్యుల సమస్యల పట్ల ఎంత శ్రద్ధగా ఉంటానో పవన్ తన పనుల ద్వారా మరో సారి చాటిచెప్పారు.

## సొంత గ్రామంలో ఏమ్మెల్యేకు చేదు అనుభవం

### నాయకులను ఉరికించిన గిరిజనులు

#### గ్రామంలో విలీనానికి ఒప్పకోని తండా వాసులు..ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు



**వరంగల్ ,మహా:** అధికార పార్టీకి చెందిన ఓ ఎమ్మెల్యే సొంత గ్రామంలో నాయకులకు చేదు అనుభవం ఎదురైంది. ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సొంత గ్రామం అమీనాబాద్ నుండి పతినాయక్ తండాను గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేశారు. అయితే, పాత గ్రామ పంచాయతీలో ఆ తండాను విలీనం చేయడానికి బుధవారం గ్రామసభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన అధికారులు, కాంగ్రెస్ నాయకులను తండా వాసులు నిలదీశారు. తండాతో సంబంధం లేని ఇతర గ్రామాల కాంగ్రెస్ నాయకులు తమ తండా పైకి వచ్చి తమపై దౌర్జన్యం చేస్తూ గొడవలు సృష్టిస్తున్నారని, తమ తండాను ఎట్టి పరిస్థితుల్లో అమీనాబాద్ గ్రామంలో కలపకూడదంటూ తేల్చిచెప్పారు. అక్కడి నుంచి నాయకులను పంపించివేశారు. తమ తండాను యథావిధి గ్రామపంచాయతీగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు అధికారులకు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దీంతో అక్కడ కొంత సమయం వరకు ఉద్రిక్త పరిస్థితి నెలకొన్నది. పోలీసులు కలుగజేసుకుని వారిని శాంతింపజేశారు.

## నేటి నుండి ఈడీ యాక్షన్

**హైదరాబాద్, మహా:** ఫార్ములా ఈ కారు రేసు కేసు వ్యవహారంపై ఈడీ యాక్షన్ బుధవారం ప్రారంభమైంది. బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్‌కు ఈడీ అధికారులు సమన్లు జారీ చేసి జనవరి 7న విచారణకు హాజరు కావాలని స్పష్టం చేశారు. ఇదే కేసుకు సంబంధించి నాటి పురపాలక శాఖ ప్రత్యేక కార్యదర్శి అర్వింద్ కుమార్‌ను గురువారం, హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్‌రెడ్డిని జనవరి 3న విచారణకు హాజరు కావాలని ఈడీ అధికారులు సమన్లు జారీ చేశారు. కేటీఆర్ తదితరులపై ఏసీబీ ఎఫ్ఐఆర్ నమోదు చేసిన వెంటనే డిసెంబర్ 20న అధికారులు కేటీఆర్‌ను ఏ1గా, అర్వింద కుమార్‌ను ఏ2గా, బిఎల్ఎన్ రెడ్డిని ఏ3గా పేర్కొంటూ మనీ లాండరింగ్, ఫెమా చట్టాల కింద ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్టు (ఈసీఐఆర్) నమోదు చేశారు. ఈడీ నోటీసులు జారీచేసి విచారణను ప్రారంభిస్తోంది. ఎ2 అర్వింద్ కుమార్ తో విచారణ షురూ చేస్తోంది.



## డీజీపీ, హైదరాబాద్ సీపీకి ఎన్‌హెచ్ఆర్సీ నోటీసులు

### 4 వారాల్లో నివేదిక సమర్పించాలని ఆదేశం

**హైదరాబాద్, మహా:** సంధ్య థియేటర్ ఘటన విషయమై రాష్ట్ర డీజీపీ, హైదరాబాద్ సీపీకి జాతీయ మానవహక్కుల కమిషన్ నోటీసులు జారీ చేసింది. ఆ ఘటనపై వివరణ ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొంది. సీనియర్ ర్యాంక్ పోలీస్ అధికారితో విచారణ జరిపి, ఘటనపై నాలుగు వారాల్లో నివేదిక సమర్పించాలని ఆదేశించింది. కాగా, సంధ్య థియేటర్ ఘటనపై ఎన్‌హెచ్ఆర్సీకి రామారావు అనే న్యాయవాది ఫిర్యాదు చేశారు. పుష్ప2 ప్రీమియర్ షో సందర్భంగా లాఠీఛార్జ్ చేశారని, లాఠీఛార్జ్ వల్లే రేవతి చనిపోయిందని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదును స్వీకరించిన ఎన్‌హెచ్ఆర్సీ రాష్ట్ర డీజీపీ, సీపీకి నోటీసులు జారీ చేసింది.

## రైతులకు మరో గుడ్‌న్యూస్

### 2 బీమా పథకాలను పొడిగించిన కేంద్రం

#### డీఏపీ 50 కేజీల ఎరువుల బస్తా రూ. 1350లు

#### ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ నిర్ణయం



**న్యూఢిల్లీ, మహా :** ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన (పీఎంఎఫ్ బీవై)తో పాటు పునర్వ్యవస్థీకరించిన వాతావరణ ఆధారిత పంటల బీమా (ఆర్ డబ్ల్యూబీసీఐఎస్) పథకాలను కేంద్రం మరో ఏడాదికి పొడిగించింది. దీంతో రైతుల పంటలకు మరింత రక్షణ లభించడమే కాకుండా నష్టాల పట్ల ఆందోళన తగ్గనుంది. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో నిర్వహించిన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ (సీసీఈఏ) బుధవారం సమావేశమై, ఈ నిర్ణయాలు తీసుకుంది. 2025లో తొలి కేబినెట్ భేటీని మోదీ రైతులకు అంకితం చేశారన్న కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్, రైతుల సంక్షేమం గురించి భేటీలో చర్చ జరిగిందని సమావేశం అనంతరం మీడి.యాకు తెలిపారు. రెండు పంటల బీమా పథకాలను (పీఎంఎఫ్ బీవై, ఆర్ డబ్ల్యూబీసీఐఎస్) కేంద్రం 2025 26 వరకు పొడిగించినట్లు అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. వీటిని 15వ ఆర్థిక సంఘం కాలానికనుగుణంగా పొడిగిస్తూ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. రెండు పీఎంఎఫ్ బీవై, ఆర్ డబ్ల్యూబీసీఐఎస్ పథకాలకు 202021 నుంచి 202425 ఆర్థిక సంవత్సరం వరకు రూ.66,550 కోట్లు కేటాయించగా, దాన్ని 202122 నుంచి 202526 ఆర్థిక సంవత్సరాలకు గాను రూ.69,515.71 కోట్లకు పెంచారు. రెండు పంటల బీమా పథకాల అమలులో సాంకేతికతను వినియోగించేందుకు రూ.824.77 కోట్ల కార్పస్‌తో ప్రత్యేక నిధి ఏర్పాటుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిందని అశ్వినీ వైష్ణవ్ చెప్పారు. ఈ టెక్నాలజీ వినియోగంతో పంట నష్టం అంచనాలను త్వరగా తెలుసుకోవడమే కాకుండా క్లెయిమ్ సెటిల్‌మెంట్, వివాదాలను తగ్గించేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు. 50 కిలోల డీఏపీ ఎరువుల బస్తాను రూ.1,350 చొప్పున రైతులకు అందజేసేందుకు రూ.3,850 కోట్ల ప్రత్యేక ప్యాకేజీని పొడిగిస్తున్నట్లు వెల్లడించారు. ప్యాకేజీ పెంపుతో రైతులకు డీఏపీ ఎరువుల 50 కేజీల బస్తా 1,350 రూపాయలకే అందనుంది.

**మొదటి కేబినెట్ రైతులకు అంకితం : మోదీ ట్వీట్**

కేబినెట్ నిర్ణయాలపై ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. "రైతుల సంక్షేమానికి పూర్తిగా కట్టుబడి ఉన్న ప్రభుత్వం మాది. దేశానికి అన్నం పెట్టేందుకు శ్రమించే మన రైతులు గర్వకారణం. 2025 మొదటి క్యాబినెట్ భేటీని రైతుల శ్రేయస్సు కోసం అంకితం చేశాం. వారి విషయంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నందుకు ఆనందంగా ఉంది" అని ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

## ఈ న్యూ ఇయర్ కిక్కే వేరబ్బా

### వారం రోజుల్లో రూ.1700 కోట్ల మందు తాగేశారు

**హైదరాబాద్, మహా :** నూతన సంవత్సరం సందర్భంగా రాష్ట్రంలో భారీగా మద్యం అమ్ముడుపోయింది. గడిచిన వారం రోజులు మద్యం డిపోల నుంచి దుకాణదారులకు సరఫరా అయిన మద్యం తీసుకుంటే ప్రతి రోజు దాదాపు రూ. 200 కోట్ల విలువైన మద్యం సరఫరా అయినట్లు తెలుస్తోంది. ఒక్క డిసెంబర్ నెలలోనే రూ. 3,805 కోట్లు విలువైన 38.07లక్షల కేసుల లిక్కర్, 45.09లక్షల కేసులు బీర్లు అమ్ముడు పోయినట్లు అధికారిక లెక్కలు వెల్లడిస్తున్నాయి. గత సంవత్సరం జనవరి నుంచి డిసెంబర్ వరకు తీసుకుంటే ఏకంగా రూ.37,682 కోట్లు విలువైన 3.76 కోట్లు కేసులు లిక్కర్, 5.47 కోట్ల కేసుల బీర్లు అమ్ముడు పోయినట్లు అధికారిక గణాంకాలు తెలిపాయి.

ఇక న్యూయర్ వేడులకల్లో భాగంగా మద్యం భారీగా అమ్ముడుపోతుందని దుకాణదారులు భారీ ఎత్తున మద్యాన్ని నిల్వ చేసుకున్నారు. డిసెంబర్ నెల 22వ తేదీ నుంచి 31వ తేదీ వరకు పది రోజుల్లో రెండు ఆదివారాలు, ఒక క్రిస్మస్ మూడు సెలవు రోజులు పక్కన పెడితే మిగిలిన 7 రోజులు డిపోల నుంచి భారీగా మద్యం సరఫరా అయ్యింది. వారం రోజుల్లో ఏకంగా దాదాపు రూ.1700 కోట్లు విలువైన మద్యం డిపోల నుంచి అమ్ముడుపోయింది. వారం రోజులు జరిగిన మద్యం విక్రయాలను పరిశీలించినట్లయితే ఈ నెల 23వ తేదీన రూ.193 కోట్లు, 24వ తేదీన రూ.197 కోట్లు, 26వ తేదీన రూ.192 కోట్లు, 27వ తేదీన రూ.187 కోట్లు, 28వ తేదీన రూ.191 కోట్లు, 30వ తేదీన రూ. 402 కోట్లు, 31వ తేదీన రూ.282 కోట్లు విలువైన మద్యం డిపోల నుంచి మద్యం దుకాణాలకు చేరినట్లు అధికారిక గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. గత ఏడాది ఇదే 22వ తేదీ నుంచి 31వ తేదీ వరకు జరిగిన అమ్మకాలను పరిశీలించినట్లయితే రూ.1510 కోట్లు మాత్రమేనని ఎక్సైజ్ అధికారులు తెలిపారు. అంటే గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది రెండు వందల కోట్ల విలువైన మద్యం అదనంగా అమ్ముడుపోయినట్లు స్పష్టం అవుతోంది.








# కొత్త సంప్రదాయానికి సీఎం రేవంత్ శ్రీకారం

**హైదరాబాద్, మహా:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సరికొత్త సంప్రదాయానికి శ్రీకారం చుట్టారు. గత సంప్రదాయాలకు భిన్నంగా మార్పు కోరుకుంటూ సీఎం రేవంతే స్వయంగా మంత్రులకు ఫోన్లు చేసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. మీరు కూడా మీ మీ స్థాయిలో మీ కింది నాయకులకు,కార్యకర్తలకు ఫోన్లు చేసి మాట్లాడాలని సూచించారు. నూతన సంవత్సర వేడుకలకు భిన్నంగా కార్యాచరణ దిశగా బాధ్యతాయుతంగా ముందుకెళ్లాలని సీఎం నేతలకు సూచించారు. ప్రజా ప్రతినిధులుగా మొదటిసారి గెలవడం మీ గొప్ప కాదు, రెండోసారి గెలుపు అనేది చాలా ఇంపార్టెంట్ అని అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా క్యాడర్ ను కలుపుకొని ముందుకెళ్లాలని, ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులను ప్రజల్లోకి క్షేత్రస్థాయిలో తీసుకెళ్లి వారికి వివరించాలని దిశా నిర్దేశం చేశారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు ముఖ్యంగా నూతనంగా గెలిచిన ఎమ్మెల్యేలు, ఎంపీలను ఉద్దేశించి సీఎం మాట్లాడారు. మొదటిసారి గెలవడం గొప్పకాదు రెండోసారి గెలిచిన వారే నాయకులు అని, అందరికీ గుర్తు చేశారు. రాజకీయంగా అంచలంచలుగా ఎదిగిన తీరును సీఎం వివరించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల లక్ష్యంగా కలిసికట్టుగా ఎటువంటి గ్రూపు తగాదాలు లేకుండా పనిచేయాలని కోరారు. చిన్నచిన్న గ్రూప్ తగాదాలు ఉన్న చోట సర్దుకుపోయి ముందుకెళ్లాలని మాకు సూచించారు.

### సీఎంను కలవడం స్ఫూర్తినిచ్చింది- ఎంపీ చామల

నూతన సంవత్సరం సందర్భంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపానని, ఈ సందర్భంగా సీఎం చేసిన సూచనలు సమాజం పట్ల నూతనంగా ఎన్నికైన తమకు మరింత బాధ్యతను పెంచిందని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. ప్రజాపాలన గురించి ముఖ్యమంత్రి చేసిన దిశా నిర్దేశం గతానికంటే భిన్నంగా స్ఫూర్తిదాయకంగా ఉందన్నారు. సీఎంను కలిసిన తర్వాత తనకు సమాజం పట్ల మరింత బాధ్యత పెంచుకోవాల్సిన అవసరం ఉందని అనిపించిందని, ఎంతో స్ఫూర్తిని ఈ రోజు కలిగించిందని చామల అన్నారు.

EDITORIAL
ఎడిటోరియల్

# మోడీకి సవాల్‌గా ఢిల్లీ పొలిటికల్ పిక్చర్



**మహా ప్రత్యేకం:**

భారత రాజకీయాలను మలుపుతిప్పే ఏడాదిగా 2025 ఉండబోతోంది. లోక్ సభలో ముచ్చెమటలు పట్టినా మహారాష్ట్ర ఎన్నికల్లో ఊరటపొందిన బిజెపి పరివారానికి 2025 ఓ పెద్ద పరీక్ష. లోక్ సభ ఎన్నికల్లో విజయానికి దగ్గర దాకా వెళ్ళి.. మోడీకి ఓటమి భయాన్ని పరిచయం చేసి వచ్చిన రాహుల్ గాంధీ తర్వాత జరిగిన హర్యానా, మహారాష్ట్ర ఎన్నికల్లో ఆశించిన విజయాలు పార్టీకి అందించలేకపోయారు. ఓవరాల్ గా 2024 కథ ముగిసింది. 2025 ప్రవేశం జరిగింది. ఇపుడు ఉంది అసలు సవాల్. వచ్చే ఎన్నికల్లో రాహుల్ గాంధీని అడ్డుకోవడం అంత ఈజీ కాదని తెలుసు. అందుకే సరికొత్త వ్యూహాలను బిజెపి రచిస్తోంది. జమిలి గందరగోళానికి తెరతీసింది. మరోవైపు ఈ ఏడాది, వచ్చే ఏడాది జరిగే ఎన్నికలు పెద్దసవాల్. ఎందుకంటే మూడ్ ఆఫ్ ది నేషన్ ఎలా ఉండబోతోందో క్లారిటీ రానుంది. 2025 ఫిబ్రవరిలో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నాయి. ఈ ఏడాది నవంబర్ లో బిహార్ అసెంబ్లీ పోల్స్ ఉంటాయి. ఈ రెండింటి ఫలితాలు మూడ్ ఆఫ్ ది నేషన్ సంగతి తేల్చనున్నాయి. ఇక 2026 మేలో అసోం, బెంగాల్, పుదుచ్చేరి, తమిళనాడు, కేరళ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఇవైతే భవిష్యత్ ఎన్నికలపై పెద్ద ఎఫెక్టే చూపబోతున్నాయి. ఢిల్లీలో కేజ్రీవాల్ ను అరెస్ట్ చేసి, మంత్రులపై ఆరోపణలు చేసి.. అనేక ప్రయత్నాలు చేసింది బిజెపి. ఇంతచేసినా కేజ్రీవాల్ ను నిలువరిస్తుందా లేదా చూడాలి. ఇక్కడ కాంగ్రెస్ ఒంటరిగా బరిలో నిలిచింది. ఇక ఎన్నిక ఎన్నికకూ తీర్పు మార్చడంలో ప్రజలు నేర్పరితనం ప్రదర్శిస్తున్నారు. ఏ ఎన్నికల్లోనూ.. ఏ ఒక్కరికీ గంపగుత్తగా ఓట్లేయడం లేదు. అందుకే కేంద్రప్రభుత్వం జమిలి ప్రయోగానికి సై అంది. ఇప్పటికే బిల్లుకు పచ్చజెండా ఊపింది. పార్లమెంట్ లో చర్చించింది. జేపీసీకి దీన్ని రివ్యూ కోసం పంపారు. పరిస్థితులు అనుకూలంగా ఉన్నట్లు బిజెపి భావిస్తే జమిలికి జై అంటుంది. అదీ త్వరలోనే క్లారిటీ రానుంది. ఇప్పటికే స్వరూపాలపై చర్చలు జరుగుతున్నాయి.

## ఢిల్లీతో షురూ

ఫిబ్రవరి 2025లో జరగబోయే ఈ ఎన్నికల కోసం పార్టీలన్నీ కసరత్తు పెంచాయి. ఓవైపు అధికార పార్టీ ఆప్, ఇంకోవైపు బీజేపీ, కాంగ్రెస్ ప్రయత్నాలు ముమ్మరం చేశాయి.అరవింద్ కేజ్రీవాల్ అయితే రోజుకో స్కీం ప్రకటిస్తున్నారు. స్పీడ్ పెంచేశారు. కాంగ్రెస్ తో పొత్తు ఉండదని ముందే చెప్పేశారు. ఢిల్లీలో ట్రయాంగిల్ వార్ నడుస్తోంది. అక్కడి 70 అసెంబ్లీ స్థానాల చుట్టూ రాజకీయం సుడులు తిరుగుతోంది. రాజధాని ఓటర్ల ఆదరణ తనకు ఇంకా ఉందని నిరూపించుకోవాలంటే కేజ్రీవాల్ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి తీరాలి. లేదంటే ఆయనతో పాటు ఆమ్ ఆద్మీ పార్టీ ఫ్యూచర్ కూడా గందరగోళంలో పడుతుంది. ఇటీవలి లోక్‌సభ ఎన్నికల్లో ఆప్, కాంగ్రెస్ కలిసి పోటీ చేసినా ఢిల్లీలోని 7 లోక్‌సభ స్థానాల్లో ఒక్క సీటునూ గెలవలేకపోయాయి. అందుకే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ ఒంటరిగా బరిలో దిగాలని డిసైడ్ అయింది. దీంతో దళిత, ముస్లిం ఓట్ల విషయంలో ఆప్ నష్టపోయే అవకాశాలు కనిపిస్తున్నాయంటున్నారు. ఆప్ పాలనపై ఈ రెండు వర్గాల్లో ఉన్న అసంతృప్తి కాంగ్రెస్, బీజేపీల్లో దేనికి ప్లస్ అవుతుందోనన్న ఉత్కంఠ కనిపిస్తోంది. నిజానికి ఢిల్లీ అసెంబ్లీలో కాంగ్రెస్ పార్టీ ఓటింగ్ శాతం 10శాతానికి పడిపోయింది. ఇది ఆ పార్టీకి పెద్ద సవాలే. పుంజుకుని నిలబడేలా ప్లాన్ చేసుకుంటోంది. ఒంటరిపోరుతో ఎవరు నిలబడుతారు.. ఎవరు నీరసిస్తారో చూడాలి. ఇక ఢిల్లీ ఓటర్లకు ఎన్నిక ఎన్నికకు తీర్పు మార్చడం అలవాటుగా మారింది. 2020 ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్‌ఆద్మీకి 53శాతం ఓట్లు రాగా, బీజేపీకి 38శాతం వచ్చాయి. కాంగ్రెస్ ఓట్లు నాలుగు శాతానికి పడిపోయాయి. 2015 అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ కు 54, బీజేపీకి 32, కాంగ్రెస్‌కు 9 శాతం ఓట్లు వచ్చాయి. మరోవైపు ఢిల్లీ పరిధిలోని లోక్ సభ సీట్లలో మాత్రం బీజేపీ మొదటి నుంచి ఆధిక్యం ప్రదర్శిస్తోంది. 2024 లోక్ సభ ఎన్నికల్లో బీజేపీకి 54శాతం ఓట్లు రాగా, ఆప్‌కు 24, కాంగ్రెస్‌కు 18శాతం ఓట్లు లభించాయి. ఢిల్లీ ఓటర్లలో 32శాతం మంది మొదటినుంచీ బీజేపీ వెనక స్థిరంగా నిలుస్తున్నారు. ఆమ్ ఆద్మీ పార్టీకి 18 శాతం గ్యారెంటీ ఓట్ బ్యాంక్ కనిపిస్తోంది. మరో 10 నుంచి 15 శాతం మంది తటస్థ ఓటర్లు అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్, లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీవైపు షిఫ్ట్ అవుతూ కనిపిస్తున్నారు. దీంతోనే అసెంబ్లీ వరకు ఆప్, లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ ఆధిక్యం సాధిస్తున్నాయి. రాష్ట్రంలో పాలన, జాతీయ అంశాలు ఢిల్లీ ఓటర్లను ప్రభావితం చేస్తున్నాయి. ఢిల్లీలో కొన్ని నియోజక వర్గాల్లో ముస్లిం ఓటర్లదే మెజారిటీ ఉంది. ఎన్నికల రిజల్ట్స్ ను ప్రభావితం చేసే కెపాసిటీ వారికి ఉంది. కాంగ్రెస్, ఆప్‌ల మధ్య పొత్తు లేక ముస్లిం ఓటర్లు ఆ రెండు పార్టీల మధ్య చీలతారన్న అభిప్రాయం ఉంది. అటు మొదటి నుంచి కాంగ్రెస్‌కు అండగా ఉన్న దళితులలో చాలామంది ఆప్ వైపు మళ్లినా, ఇటీవలి పరిణామాలు వారిలో పునరాలోచన కలిగేలా చేస్తున్నాయి. ఢిల్లీ మాజీ మంత్రి, ప్రముఖ దళిత నాయకుడు రాజేంద్రపాల్ గౌతమ్‌కు 2022 అక్టోబర్ లో కేజ్రీవాల్ తప్పించారు. దాంతో ఆప్ పై దళితుల ఆగ్రహం పెరిగింది. గౌతమ్ తర్వాత సామాజిక సంక్షేమ శాఖ మంత్రిగా నియమితుడైన రాజ్‌కుమార్ ఆనంద్ కూడా 2024 ఏప్రిల్‌లో ఆమ్‌ఆద్మీపార్టీకి రాజీనామా చేశారు. పార్టీ దళిత వ్యతిరేక విధానాలు పాటిస్తుండడంతోనే రిజైన్ చేస్తున్నానని ఆనాడు చెప్పుకొచ్చారు. మరికొందరు దళిత నాయకులు కూడా ఆప్‌ను వదిలి కాంగ్రెస్‌లో చేరారు. మరోవైపు కాంగ్రెస్ దళితుల ఆకర్షణను పెంచుకుంటోంది.

ఇప్పటివరకూ ఆప్ నుంచి ఢిల్లీని చేజిక్కించుకోలేకపోయిన బీజేపీ.. కేజ్రీవాల్‌ను గద్దె దింపేందుకు ఏ అవకాశాన్నీ వదలడం లేదు. ఎన్నికలకు ముందు మరోవైపు హామీల వర్షం కురిపిస్తున్నారు కేజ్రీవాల్. ఇళ్లకు ఫ్రీ కరెంట్ కొనసాగింపు, మహిళలకు ఆర్థిక సహాయం అందించే ముఖ్యమంత్రి మహిళా సమ్మాన్ యోజన, సీనియర్ సిటిజన్లకు ఉచిత ఆరోగ్య సంరక్షణ అందించే సంజీవని యోజన, ఆటో రిక్షా డ్రైవర్లకు బెనిఫిట్స్, విద్య, ఆరోగ్య సంరక్షణపై కేజ్రీవాల్ దృష్టి సారించడం కూడా ఆయన రాజకీయ విజయానికి కీలకంగా మారాయి. అటు పూజారులకు నెలకు 18 వేలు ఇస్తామని తాజాగా హామీ ఇచ్చారు. ఇలా అన్ని వర్గాలను ఆకట్టుకునేలా ఉచిత హామీలకు కేజ్రీవాల్ పెద్ద పీట వేస్తున్నారు . 2025 ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ కేజ్రీవాల్ చౌరస్తాలో ఉన్నట్లుగా కనిపిస్తోంది. ప్రత్యర్థి పార్టీలు ఎక్కువ పట్టుదలగా ఉన్నాయి. పైగా సవాళ్లు పెరిగాయి. బీజేపీ దూకుడు ప్రచారం, కేజ్రీవాల్ చుట్టూ వివాదాలు, అంతర్గత పార్టీ వ్యవహారాల్లో లుకలుకలు, సంకీర్ణ రాజకీయాల సంక్లిష్టత ఇవన్నీ కేజ్రీవాల్‌పై ఒత్తిడిని పెంచుతున్నాయి. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు కచ్చితంగా దేశ రాజకీయాలపై ప్రభావాన్ని చూపుతాయి.

## బీహార్‌లో బీజేపీ, జేడీయూ సంకీర్ణ ప్రభుత్వం

ఈఏడాది ఎన్నికలు జరగబోయే మరో కీలక రాష్ట్రం బిహార్. ఇక్కడ బీజేపీ, జేడీయూ సంకీర్ణ ప్రభుత్వం నడుస్తోంది. ఇక్కడి రాజకీయాలు ఎప్పుడూ మహారాష్ట్ర తరహాలో విభిన్నంగా గందరగోళంగా ఉంటాయి. ఎప్పుడు ఎవరితో ఎవరు ఎలా జట్టుకడుతారో కూడా చెప్పలేని పరిస్థితులు ఉంటాయి. జంపింగ్ పాలిటిక్స్ తో కూటములు అధికారాన్ని కోల్పోయిన పరిస్థితి ఉంది. అయితే కేంద్రంలో నితీష్ కుమార్ పార్టీ మద్దతు కచ్చితంగా బిజెపికి అవసరం ఉంది. దీంతో బిహార్ లో నితీష్ సారథ్యంలోనే అసెంబ్లీ ఎన్నికలకు వెళ్లాల్సిన పరిస్థితి బీజేపీకి ఉంది. అందుకే ఇంకా 10 నెలలు ఎన్నికలకు టైమ్ ఉన్నప్పటికీ నితీష్ కుమార్ సారథ్యంలోనే అసెంబ్లీ ఎన్నికలకు వెళ్తామని బీజేపీ క్లారిటీ ఇచ్చింది. బిహార్ లో మొత్తం 243 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. సభ గడువు 2025 నవంబర్ తో ముగియనుంది. ఈ ఫలితం కూడా ఎన్డీఏకు ఎలాంటి ఫ్యూచర్ ఉండబోతోందో క్లారిటీ ఇవ్వబోతోంది. ఎలాగైనా గెలవాలన్న లక్ష్యంతోనే నితీష్ కుమార్ నేతృత్వంలోనే ఎన్నికలకు వెళ్తామని ఇప్పటి నుంచే బీజేపీ, మిత్రపార్టీలు తేల్చిచెబుతున్నాయి. వచ్చే ఏడాది ఏకంగా 5 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నాయి. అసోం, బెంగాల్, పుదుచ్చేరి, తమిళనాడు, కేరళ. ఈ రాష్ట్రాలన్నీ కీలకమే. ఈ ఎన్నికల మధ్య, సవాళ్ళ మధ్య ఫ్యూచర్ తేలిపోనుంది. అప్రతిహతంగా గెలుచుకుంటూ వస్తేనే లోక్ సభ ఎన్నికల్లో తడబడ్డ బిజెపి.. ఈ అసెంబ్లీ సవాల్ ను ఎదుర్కొని మునుపటి ఫామ్ ప్రదర్శిస్తాయా లేదా చూడాలి.

## మహారాష్ట్ర హర్యానాలో మారిన ట్రెండ్స్

ఓటరు నాడి ఎప్పుడు ఎలా ఉంటుందో ఊహించడం కష్టమే. 2024 మేలో జరిగిన లోక్ సభ ఎన్నికల్లో మహారాష్ట్ర ఓటర్లు కాంగ్రెస్ కూటమికి అక్కడ పట్టం కట్టారు. మొన్నటికి మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం ఎన్డీఏ కూటమికే ఓటు వేశారు. 5 నెలల గ్యాప్ లోనే కథ మొత్తం మారిపోయింది. ఒకటి అనుకుంటే ఇంకోటి జరిగింది. గత మే నెలలో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో మొత్తం 48 ఎంపీ సీట్లలో కేవలం 17 మాత్రమే గెలుచుకున్న మహాయుతి.. అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం ఎక్కువ సీట్లను గెలుచుకుంది. లోక్‌సభ ఎన్నికల్లో 28 చోట్ల పోటీచేసిన బీజేపీ 9 సీట్లు మాత్రమే గెలిచింది. హర్యానాలోనూ అందరూ కాంగ్రెస్ గెలుస్తుందని అంచనా వేస్తే పోలింగ్ డబ్బాలు తెరిచాక కమలం వికసించింది. హర్యానాలో కాంగ్రెస్ కచ్చితంగా గెలుస్తుందని అంతా అంచనాలు కట్టారు. ఎగ్జిట్ పోల్స్ కూడా అదే విషయం చెప్పాయి. ప్రభుత్వానికి వ్యతిరేకంగా అక్కడ చాలా ఉద్యమాలు జరిగిన తర్వాత కూడా బీజేపీనే హర్యానాలో మూడోసారి అధికారంలోకి వచ్చింది. కాంగ్రెస్‌కు ఓటమి తప్పలేదు. అయితే ఇవే ఓటములు వరుసగా ఉండవు కదా. త్వరలో జరిగే ఎన్నికలు కూడా ఏదైనా కొత్త మలుపు తీసుకుంటాయా అన్నది ఆసక్తికరం.

## మోడీకి ఆదరణ తగ్గినా..

2024లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ 240 సీట్లు సాధించింది. ఆ పార్టీ నేతృత్వంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడింది. బీజేపీకి సొంతంగా మెజార్టీ చాలకపోవడం వల్ల ఎన్డీఏలో భాగస్వామ్య పార్టీలు ప్రధానంగా టీడీపీ, జేడీయూకి ప్రాధాన్యత పెరిగింది. 2014, 2019లో బీజేపీ కేంద్రంలో సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఈసారి ప్రభుత్వ ఏర్పాటుకు సరిపడా మెజార్టీ సాధించలేకపోవడానికి ప్రధాని మోడీకి ప్రజాదరణ తగ్గడమే కారణమన్న అభిప్రాయాలు వినిపించాయి. కానీ మహారాష్ట్ర, హర్యానా వంటి చోట్ల గెలుపు మళ్ళీ పరిస్థితిని మొదటికి తెచ్చాయి. తాజాగా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల రూపంలో మోడీకి పెద్ద సవాలే ఉంది. హర్యానా, మహారాష్ట్రలో ప్రతిపక్షాలు గెలిచి ఉంటే కేంద్రంలో మోడీ ప్రభుత్వం బలహీనపడి ఉండేది. అలాగే ఎన్డీఏలో బీజేపీ ప్రభావం కూడా తగ్గిపోయుండేది. కానీ అలా జరగలేదు. అయితే త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికలు, జమిలి వ్యూహాలు దేశ రాజకీయాలను నిర్దేశించనున్నాయి. జమిలి విధానం 2029 సార్వత్రిక ఎన్నికల తర్వాతే ఆచరణలోకి వచ్చేలా కనిపిస్తోంది. ఈ ఏడాది కాంగ్రెస్ కంటే మోడీకి, బిజెపికి అత్యంత కీలకం. సవాళ్ళను ఎదుర్కొని బిజెపి ఎలాంటి విజయాలు అందుకుంటుదో చూడాలి.

**రచనలకు ఆహ్వానం**
ప్రతీరోజు ప్రచురితమయ్యే ఎడిట్ పేజీకి దేశ, రాష్ట్ర రాజకీయాలు, అంతర్జాతీయ పరిణామాలు, ప్రభుత్వాల తీరుతెన్నులు, వివిధ రంగాలపై విశ్లేషణలు, వ్యాసాలు, తాజా అంశాలపై అభిప్రాయాలు పంపండి.
మీ రచనలు పంపాల్సిన చిరునామా:
editor@mahaadaily.com | whatsapp- 7436939999

# పెట్టుబడులే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి విదేశీ పర్యటన

## జనవరి 13 నుంచి మూడు దేశాల్లో పర్యటించనున్న సీఎం

### సింగపూర్ లో జరిగే పారిశ్రామిక వేత్తల సమావేశానికి హాజరు

### తోడుగా శ్రీధర్ బాబు, ఐటీ శాఖ కార్యదర్శి జయేష్ రంజన్



**హైదరాబాద్, మహా :** పెట్టుబడులే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జనవరి నెలలో మూడు దేశాలలో పర్యటించనున్నారు. జనవరి 13 నుంచి ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లనున్నారు. రాష్ట్రంలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని ఇప్పటికే ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే ఆస్ట్రేలియాలోని క్వీన్స్‌ల్యాండ్ యూనివర్సిటీని పరిశీలించనున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ తోపాటు ప్రభుత్వ సలహాదారుడు జితేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేశ్ రంజన్, స్పోర్ట్స్ ఎండీ సోని బా, స్పోర్ట్స్ ఛైర్మన్ శివసేన రెడ్డి వెళ్లనున్నారు. ఈ బృందం జనవరి 13వ తేదీ రాత్రి ఆస్ట్రేలియా బయల్దేరుతుంది. 14, 15, 16, 17 నాలుగు రోజులపాటు ఆస్ట్రేలియాలో సీఎం టీమ్ పర్యటించనుంది. ఈ సందర్భంగా ఆస్ట్రేలియలోని పలువురు ముఖ్ులను కలవడంతో పాటు స్పోర్ట్స్ యూనివర్సిటీ నిర్మాణంలో ఆస్ట్రేలియా సంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకునేందుకు వీలైన అంఎశాలపై ప్రధాన సమాచారాన్ని తెలుసుకునే అవకాశం ఉంది. క్వీన్స్‌ల్యాండ్ విశ్వవిద్యాలయాన్ని పరిశీలించిన తర్వాత సీఎం నేతృత్వంలోని బృందం సింగపూర్ వెళ్లనుంది. సింగపూర్ పర్యటనలో సీఎం రేవంత్ టీం అక్కడి షాపింగ్ మాల్స్, క్రీడా ప్రాంగణాలను పరిశీలిస్తుంచనున్నారు. అనంతరం సింగపూర్‌లో జరగనున్న పారిశ్రామికవేత్తల సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి, తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొంటారు. ఇక, డిసెంబర్ 19వ తేదీన సింగపూర్ నుంచి స్విట్జర్లాండ్‌లోని దావోస్ వెళ్తారు.

దావోస్‌లో డిసెంబర్ 20 నుంచి 24వ తేదీ వరకు ఐదు రోజులపాటు జరగనున్న ప్రపంచ ఆర్థిక వేదిక 55వ వార్షిక సదస్సులో సీఎం రేవంత్ రెడ్డితో పాటు ఐటీ మంత్రి శ్రీధర్ బాబు, ప్రత్యేక కార్యదర్శి జయేశ్ రంజన్, ఇతర ఉన్నతాధికారులు మూడు రోజులపాటు పాల్గొననున్నారు. 2024లో దావోస్ పర్యటన సందర్భంగా సుమారు రూ. 40 వేల కోట్లకుపైగా పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందాలను రాష్ట్ర ప్రభుత్వం వేర్వేరు కంపెనీలతో డీల్ చేసుకుంది. ప్రస్తుత పర్యటనలో రాష్ట్రానికి అంతకుమించి పెట్టుబడులు రాబట్టేందుకు సీఎం రేవంత్ ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ప్రపంచంలోనే తెలంగాణను అప్ గ్రేడెడ్ కాస్మోపాలిటన్ సిటీగా మార్చాలన్న సంకల్పంతో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి సింగపూర్ లో జరుగనున్న పారిశ్రామిక వేత్తల సదస్సులో రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అనుకూల వాతావరణం, .వతలో ున్న నైపుణ్యత తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించే అవకాశాలున్నాయి. ప్రపంచంలోనే పెట్టుబడులకు సింగపూర్ స్వర్గధామంగా ఉన్న నేపథ్యంలో అక్కడ జరిగే పారిశరామిక వేత్తల సమావేశంలో పాల్గొనడం వల్ల రాష్ట్రానికి భారీ పెట్టుబడులు వచ్చే అవకాశాలున్నాయి.


# భీమా కోరేగావ్ అమరులకు కంది శ్రీనివాస రెడ్డి జోహార్లు

## మహర్ల ధైర్య పరాక్రమాలను కొనియాడిన కాంగ్రెస్ అసెంబ్లీ ఇంచార్జి




**ఆదిలాబాద్, మహా:** భీమా కోరేగావ్ యుద్ధంలో అమరులైన 22 మంది మహర్ సైనికులకు జోహార్లు అర్పిస్తున్నామని, వారి ధైర్య సాహసాల గురించి దేశం గర్వంగా చెప్పుకుంటున్నదని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. కరతాల ధ్వనులతో వారి తెగువను స్మరించుకోవాలన్నారు. బుధవారం భుక్తాపూర్ లోని అశోక్ బుద్ధ విహార్ లో జరిగిన భీమా కోరేగావ్ 206వ శౌర్యదివస్ మాన్ వందన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనకు సాంప్రదాయ పట్కా చుట్టి స్వాగతించారు. అమరుల స్థూపం వద్ద అంబేద్కర్ బుద్ధుని చిత్ర పటాలకు పూలలు వేసి నివాళ్లు అర్పించారు. క్రొవ్వొత్తులు వెలిగించి అమరులకు నివాళ్లు అర్పించి జైభీం జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోదీ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. హోంమంత్రి అమిత్ షా భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పేరెత్తవద్దంటున్నాడని దానికి బదులు దేవుడి పేరు తలిస్తే మంచిదని చెప్పడం ద్వారా అంబేద్కర్ ను అవమానించినట్టేనన్నారు. ఆయన ఏ పేరైతే తలవవద్దంటున్నాడో ఒకసారి ఢిల్లీ దాకా వినపడేలా గట్టిగా జై అంబేద్కర్ అని అనాలని పిలుపునిచ్చారు. నరేంద్ర మోదీ ప్రభుత్వ హయాంలో భారత రాజ్యంగాన్ని మార్చే కుట్ర జరుగుతున్నదని అన్నారు. రిజర్వేషన్లు ఎత్తేసే ఆలోచన జరుగుతున్నదని ఆరోపించారు. మరి రిజర్వేషన్లు తొలగించాలనుకుంటున్న నరేంద్ర మోదీని మనమే పదవి నుండి తొలగించాలా వద్దా అని ప్రశ్నించారు. మరొక్కసారి మహర్ అమరుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో గాయకుడు, రచయిత, వక్త రెంజర్ల రాజేష్, భారతీయ బుద్ధ మహాసభ రాష్ట్ర కన్వీనర్ ప్రజ్ఞ కుమార్, సొగల సుదర్శన్, దిగంబర్ కాంబ్లె, రాజు మాస్కే, రాజు పాఠడె, ఉదయ్ కుమార్ ఝూడే, రాహుల్ తాడే, ప్రమోద్ మూడే, జైనథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి అశోక్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజానీ, పబ్లిక్ ప్రాసెక్యూటర్ మేకల మధుకర్, సాహెబ్రావు, ఇజ్జగిరి సంజయ్ కుమార్, నక్క రామ్ దాస్, నాయకులు బూర్ల శంకరయ్య, దాసరి ఆశన్న, పత్తి ముజ్జు, అంజద్ ఖాన్, అఫ్రోజ్ అహ్మద్, మొహమ్మద్ రఫీక్, సయ్యద్ షౌకత్ అలీ, అతిక్ ఉర్ రహమాన్, అల్చెట్టి నాగన్న, అడ్డి రూకేష్ రెడ్డి, దేరా కృష్ణ రెడ్డి, సోమా ప్రశాంత్, తిరుమల్ రెడ్డి, మహమూద్, బాసా సంతోష్, సార్ల సత్యనారాయణ, మహిళా నాయకురాలు సోనియా మంథని తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు



కంది శ్రీనివాస రెడ్డి

**ఆదిలాబాద్, మహా:** ఈ కొత్త సంవత్సరంలో తలపెట్టిన ప్రతి పని దిగ్విజయంగా పూర్తి కావాలని, ప్రజలు అనుకున్న లక్ష్యాల వైపు చేరుకోవాలని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంఛార్జ్ కంది శ్రీనివాస్ రెడ్డి అభిలషించారు. తన క్యాంపు కార్యాలయంలో జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్త సంవత్సరంలో ప్రజలు, పాడిపంటలతో, అష్టైశ్వర్యాలు, సుఖశాంతులతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఇప్పటికే ప్రజాపాలన ద్వారా ప్రజల విశ్వసనీయత పొందిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కొత్త సంవత్సరంలో మరింత మెరుగైన పాలన అందిస్తుందని, మరిన్ని సంక్షేమ ఫలాలు ప్రజలకు అందుతాయని అన్నారు. ఈ కార్యక్రమలో నియోజక వర్గంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## విధులకు డుమ్మా కొడుతున్న 16 మంది టీచర్లు

- డ్యూటీకీ వెళ్లకుండా సదుపాయాలు పొందిన వైనం
- సర్వీస్ నుంచి తొలగించిన విద్యాశాఖ

యాదాద్రి భువనగిరి జిల్లాలో 16 మంది టీచర్లపై వేటు పడింది. వారిని సర్వీస్ నుంచి తొలగిస్తూ విద్యాశాఖ నిర్ణయం తీసుకుంది. జిల్లా పరిధిలోని పలు పాఠశాలల్లో పనిచేస్తున్న ఈ 16 మంది ఉపాధ్యాయులు పాఠశాలకు రాకుండానే అన్ని సదుపాయాలు పొందుతున్నారు. 2005 నుంచి 2022 వరకు వీరంతా అనధికారికంగా విధులకు గైర్హాజరయ్యారు. ఈ విషయం విద్యాశాఖ దృష్టికి వెళ్లింది. ఈ నేపథ్యంలో దీర్ఘకాలికంగా విధులకు గైర్హాజరవ్వడంపై వివరణ ఇవ్వాలని సదరు ఉపాధ్యాయులను నోటీసులు ఇచ్చింది. అయినప్పటికీ వారు స్పందించకపోవడంతో విద్యాశాఖ అధికారులు గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చి 16 మంది ఉపాధ్యాయులను సర్వీసు నుంచి తొలగించారు. ఈ విషయాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా సంబంధిత అధికారి వెల్లడించారు.

# గడ్డి అన్నారం మార్కెట్ నిర్మాణానికి ప్రత్యేక నిధులివ్వండి

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన చిలుక మధుసూదన్‌రెడ్డి



**అబ్దుల్లాపూర్‌మెట్, జనవరి 01, మహా:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బుధవారం ఉదయం జూబ్లీహిల్స్ లోని ఆయన నివాసంలో గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చిలుక మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ... రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం కొహెడలో నూతనంగా నిర్మించబోయే గడ్డి అన్నారం మార్కెట్ పనులకు త్వరగా ఆమోదం తెలపాలని కోరారని వివరించారు. అదేవిధంగా మార్కెట్‌కు ప్రత్యేక నిధులు కేటాయించాలని విన్నవించినట్లు తెలిపారు.

**ఎంపీ, ఎమ్మెల్యేలను కలిసిన మధుసూదన్‌రెడ్డి**

అదేవిధంగా భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డిని కూడా పెద్ద అంబర్‌పేట్‌లోని ఎంపీ క్యాంప్ కార్యాలయంలో మధుసూదన్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి న్యూ ఇయర్ విషెస్ తెలిపారు. ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డిని కూడా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



## ఎమ్మెల్యేను కలిసిన భరత్ రెడ్డి

**ఇబ్రహీంపట్నం, మహా:** ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని బుధవారం ఆయన నివాసంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అమ్మనబోల్ భరత్ రెడ్డి కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అమ్మనబోల్ అభివృద్ధి, కాంగ్రెస్ పార్టీ బలోపేతం వీరివురూ కొద్దిసేప చర్చించారు.



## కంది శ్రీనివాసరెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు వెల్లువ

**ఆదిలాబాద్, మహా:** కొత్త సంవత్సర వేళ ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కంది శ్రీనివాస రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. కైలాష్ నగర్ లోని ఆయన క్యాంపు కార్యాలయంలో అభిమానుల సందడి నెలకొంది. నియోజకవర్గంలోని నలు మూలలనుండి తరలివచ్చిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పూల బొకేలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. శాలువాలతో సత్కరించి మిఠాయిలు తినిపించుకున్నారు.

## హమాలీ కార్మికుల నిరవధిక సమ్మె




**ఆదిలాబాద్, మహా:** హమాలీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే ధ్యేయంగా చేపడుతున్న రాష్ట్ర వ్యాప్త నిరవధిక సమ్మె బుధవారం నుండి ప్రారంభమయింది. ఏఐటీయూసీ అనుబంధ తెలంగాణ సివిల్ సప్లయి హమాలీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమితి నిర్ణయం మేరకు సమ్మె చేపట్టారు. స్థానిక సివిల్ సప్లై గోదాముల ఎదుట సమ్మె శిబిరాన్ని ఏర్పాటు చేయగా... ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎస్. విలాస్, సిర్ర దేవేందర్ లు కార్యక్రమ ముఖ్యఅతిథులుగా హాజరై కార్మికులకు పూల మాలలు వేసి సమ్మెను ప్రారంభించారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ కార్మికులు నిరసన నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎస్. విలాస్ మాట్లాడుతూ... గతంలో సివిల్ సప్లయి హమాలీలతో రాష్ట్ర కమిషనర్ హామీ మేరకు ధరల ఒప్పంద జీవోను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. హమాలీ కార్మికులకు, స్వీపర్లకు రూ. 10 లక్షల ఆరోగ్య భీమా సౌకర్యాన్ని కల్పించాలని పేర్కొన్నారు. డిమాండ్లు నేరవేర్చేంతవరకు సమ్మె కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా డిప్యుటీ ప్రధాన కార్యదర్శి గాజంగుల రాజు, హమాలీలు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యలపై నిరంతరం ఉద్యమిస్తం

### కవాడిపల్లిలో ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### పాల్గొన్న రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు శివకుమార్



**అబ్దుల్లాపూర్మెట్, జనవరి 01, మహా:** విద్యారంగ సమస్యలపై ఎస్ఎఫ్ఐ నిరంతరం ఉద్యమిస్తుందని ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు గుండె శివకుమార్ అన్నారు. ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ దినోత్సంవ సందర్భంగా అబ్దుల్లాపూర్మెట్ మండలం కవాడిపల్లిలో జెండా ఆవిష్కరణ చేశామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యారంగ సమస్యలపై ఎస్ఎఫ్ఐ నిరంతరం ఉద్యమిస్తుందన్నారు. స్వతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం అనే మూడు ఆశయాల కోసం, అందరికీ విద్య అందించడం కోసం అనునిత్యం ఉద్యమిస్తున్నామన్నారు. ఈ తరుణంలో ఎస్ఎఫ్ఐ విద్యార్థి ఉద్యమంలో అనేకమంది ప్రాణాలు అర్పించారని, అమరవీరుల స్ఫూర్తితో ఎస్ఎఫ్ఐ మరింత ముందుకు సాగుతుందన్నారు. అధ్యయనం పోరాటం అనే నినాదంతో ఎస్ఎఫ్ఐ దేశంలో విద్యార్థుల సమస్యలపై పోరాడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సిద్ధూ, హర్షిత్, శివ, వేణు, ఉదయ్ పాల్గొన్నారు.

## పెళ్లికి నిరాకరించిన విద్యార్థి..

### హత్యకు యత్నించిన మహిళ

**లక్నో:** కాలేజీలో చదువుతున్న విద్యార్థికి సోషల్ మీడియాలో ఒక మహిళ పరిచయమైంది. అతడ్ని కలిసిన ఆమె పెళ్లి చేసుకోవాలని పట్టుబట్టింది. ఆ విద్యార్థి నిరాకరించడంతో అతడి హత్యకు ప్లాన్ చేసింది. మత్తు మందు కలిపిన డ్రింక్ ఇచ్చి తెలిసిన వారితో చంపేందుకు ప్రయత్నించింది. ఉత్తరప్రదేశ్‌లోని నోయిడాలో ఈ సంఘటన జరిగింది. 21 ఏళ్ల ధీరజ్, బీకామ్ చదువుతున్నాడు. ఆరు నెలల కిందట సోషల్ మీడియా ద్వారా ప్రియ అనే మహిళతో అతడికి పరిచయం ఏర్పడింది. ఈ నేపథ్యంలో నోయిడాకు వచ్చిన ఆమె తనను పెళ్లి చేసుకోవాలని ధీరజ్‌ను అడిగింది. ఇంకా చదువు పూర్తికాని అతడు పెళ్లికి నిరాకరించాడు. కాగా, కలత చెందిన ప్రియ, ధీరజ్‌ను హత్య చేయాలని ప్లాన్ చేసింది. డిసెంబర్ 24న అతడ్ని ఆమె పిలిపించింది. కారులో ఉన్న ధీరజ్‌కు మత్తు మందు కలిపిన డ్రింక్ ఇచ్చింది. తన స్నేహితులకు ఫోన్ చేసి అతడ్ని చంపాలని చెప్పి అక్కడి నుంచి వెళ్లిపోయింది. మరోవైపు కారులో అచేతనంగా ఉన్న ధీరజ్‌ను కొందరు వ్యక్తులు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో అక్కడకు చేరుకున్న పోలీసులు, ఆ విద్యార్థిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. అతడి పరిస్థితి నిలకడగా ఉందని పోలీసులు తెలిపారు. ధీరజ్ తండ్రి ఫిర్యాదుతో ప్రియ, ఆమె స్నేహితులపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు. నిందితులైన వారిని అరెస్ట్ చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు వెల్లడించారు.



## భైంసా బంద్ ప్రశాంతం

**నిర్మల్, మహా:** నిర్మల్ జిల్లా భైంసాలో హిందు దేవాలయాల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో బంద్ ప్రశాంతంగా కొనసాగింది. పట్టణ శివారులోని నాగమ్మ దేవాలయంలో గుర్తుతెలియని దుండగులు హుండీని దొంగిలించిన ఘటనపై హిందు దేవాలయాల పరిరక్షణ సమితి ఇచ్చిన పిలుపు మేరకు దుకాణ యజమానులు స్వచ్ఛందంగా దుకాణాలను మూసివేసి బంద్‌కు సంపూర్ణ మద్దతు తెలిపారు. నాగదేవత ఆలయంలో జరిగిన దొంగతనంతోపాటు నియోజకవర్గంలోని దేవాలయాలపై వరుస దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో పోలీసులు తక్షణమే దర్యాప్తు ప్రారంభించాలని, ఈ ఘటనకు పాల్పడ్డ నిందితులను కఠినంగా శిక్షించాలని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ డిమాండ్ చేశారు.



## ఆలయాల్లో నూతన సంవత్సర శోభ

**నిర్మల్, మహా:** జిల్లా కేంద్రంలోని నగరేశ్వరవాడ శివాలయం ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. నూతన సంవత్సరం సందర్భంగా పలు ఆలయాల్లో భక్తుల సందడి నెలకొంది. వేదపండితులు మేఘరాజ్ శర్మ ఆధ్వర్యంలో కౌన్సిలర్ రాజేందర్ అయ్యప్ప స్వామి మహా పడిపూజ కన్నుల పండువగా నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించిన మండపంలో గణపతి, సుబ్రహ్మణ్య స్వామి, అయ్యప్ప స్వామి విగ్రహాలను ప్రతిష్టించి వివిధ రకాల పూలతో అనంతరం పంచామృతాలతో అభిషేకించి దివ్య పదునెట్టాంబడి వెలిగించారు. ఈ పూజా కార్యక్రమంలో శ్రీకాంత్ భజన బృందంతో పాటు చిన్నారులు ఆలపించిన భక్తి గీతాలు అక్కడున్న వారిని ఎంతగానో అలరించాయి. కార్యక్రమంలో అయ్యప్ప దీక్షాపరులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అటు గండిరామన్న, శివకోటి మందిర్, దేవరకోట దేవస్థానం, అయ్యప్ప ఆలయం భక్తులతో కళకళలాడాయి.




# హెచ్1బీలో భారీ సంస్కరణలు అవసరం


**ఆ విషయంలో నేను క్లారిటీతో ఉన్నా : ఎలన్ మస్క్**

**మహా:** హెచ్1బీ వీసాలకు స్ట్రాంగ్గా సపోర్ట్ చేస్తూ గత వారం గొంతెత్తిన టెస్లా కార్ల కంపెనీ అధినేత ఎలాన్ మస్క్ తాజాగా వెనక్కి తగ్గారు. వాటి కోసం యుద్ధానికైనా సిద్ధమేనంటూ అన్న ఆయన గొంతును సవరించుకున్నారు. విచ్ఛిన్నమైన ఆ విధానంలో భారీ సంస్కరణలు అవసరమంటూ తాజాగా ఆయన అభిప్రాయపడ్డారు. "స్పేస్ ఎక్స్, టెస్లా వంటి వందలాది కంపెనీలను స్థాపించిన నాలాంటి వ్యక్తులు అమెరికాను బలంగా తయారు చేయడంలో హెచ్1బీ వీసాలదే కీలక పాత్ర. స్వేచ్ఛ, అవకాశాలకు గమ్య స్థానం అమెరికా. అందుకే హెచ్1బీ వీసాలపై ఎవరితోనైనా సరే నేను పోరాడటానికి సిద్ధమే" అని గత వారం మస్క్ పేర్కొన్నారు. అయితే తాజాగా ఆయన కామెంట్స్పై ఓ నెటిజన్ స్పందించారు. "ప్రపంచంలోనే అత్యంత నిపుణులైన వ్యక్తులకు అమెరికా గమ్యస్థానం కావాల్సిందేనని, కానీ ప్రస్తుత హెచ్1బీ వీసాల వ్యవస్థ వీటికి పరిష్కారం కాదంటూ ఆ నెటిజన్ తన అభిప్రాయాన్ని తెలియజేశారు. దీంతో ఈ విషయంపై ఆదివారం మరోసారి మస్క్ స్పందించారు. "కనీస వేతనాన్ని గణనీయంగా పెంచి, దాంతో పాటు హెచ్1బీ వీసా నిర్వహణ వ్యయాన్ని అదనంగా చేర్చితే ఈ సమస్యను సులభంగా పరిష్కరించవచ్చు. దీని వల్ల దేశీయంగా నిపుణులను నియమించుకోవడం కంటే విదేశాల నుంచి తీసుకురావడం మరింత భారం అవుతుంది. విచ్ఛిన్నమైన ఈ విధానంలో భారీ సంస్కరణలు అవసరం అనే విషయంలో నేను చాలా క్లారిటీతో ఉన్నాను" అని ఎక్స్ వేదికగా మస్క్ పేర్కొన్నారు.

# సెలబ్రేషన్స్ చేసుకుంటున్న జనంపైకి దూసుకెళ్లిన కారు

**10 మంది మృతి.. 30 మందికి పైగా గాయాలు**





**అమెరికా:** నూతన సంవత్సరం వేళ అమెరికాలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. న్యూ ఇయర్ సెలబ్రేట్ చేసుకుంటున్న ప్రజల మీదకు ఓ కారు దూసుకెళ్లింది. ఈ సంఘటనలో పది మంది అక్కడికక్కడే మృతిచెందారు. 30 మందికి పైగా గాయపడ్డారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశాలున్నట్లు తెలుస్తున్నది. ఇందుకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళితే.. అమెరికాలోని న్యూ ఓర్లీన్స్లోని ప్రసిద్ధ పర్యాటక ప్రాంతమైన బోర్బన్ స్ట్రీట్ లో నూతన సంవత్సర వేడుకలను ప్రజలు సంబురంగా జరుపుకుంటున్నారు. బుధవారం తెల్లవారుజామున 3.15 గంటల సమయంలో ఓ కారు వేగంగా వారిపైకి దూసుకెళ్లింది. దీంతో సుమారు పది మంది అక్కడికక్కడే మృత్యువాతపడ్డారు. ముప్పై మందికిపైగా గాయపడ్డారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఇదిలా ఉంటే.. ఈ సంఘటన తర్వాత కారు డ్రైవర్ కిందకు దిగి కాల్పులు జరిపినట్లు అక్కడున్న పలువురు వ్యక్తులు పేర్కొన్నారు. దీంతో పోలీసులు ప్రతిగా కాల్పులు జరపడంతో ఆ వ్యక్తి పారిపోయినట్లు తెలిపారు. ఈ సంఘటన నేపథ్యంలో బోర్బన్ స్ట్రీట్ను పోలీసులు బ్లాక్ చేసినట్లు వెల్లడించారు. మరోవైపు ఈ బీభత్సానికి సంబంధించిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో భారీగా వైరల్ అవుతుంది.

# ఇసుక తెప్పల్లో ఇరుక్కుపోయిన ఖరీదైన కారు

**బయటకు లాగిన ఎడ్ల బండి.. భారీగా వైరల్ అవుతున్న వీడియో**



**మహారాష్ట్ర:** నూతన సంవత్సరం వేళ ముంబైలో అరుదైన సంఘటన చోటు చేసుకుంది. ఖరీదైన లగ్జరీ రేస్ కారు బీచ్‌లోని ఇసుకలో కూరుకుపోయింది. దానిని బయటకు తీసేందుకు కొందరు ప్రయత్నించి విఫలమయ్యారు. చివరకు ఆ కారును ఎడ్ల బండి సహాయంతో బయటకు లాగారు. అందుకు సంబంధించిన వీడియో క్లిప్ ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతుంది. కాగా, మహారాష్ట్రలోని రాయ్‌గఢ్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ముంబైకు చెందిన ఇద్దరు వ్యక్తులు ఖరీదైన ఫెరారీ కారులో రాయ్‌గఢ్‌లోని రెవ్‌దండా బీచ్‌కు వచ్చారు. అయితే ఆ బీచ్‌లోని ఇసుకలో ఫెరారీ కారు టైర్లు కూరుకుపోయాయి. దీంతో ఆ కారు అక్కడ చిక్కుకుని ముందుకు కదలలేకపోయింది. దీంతో ఆ కారును తోసేందుకు కొందరు వ్యక్తులు ప్రయత్నించినా ఫలితం లేకుండా పోయింది. ఇంతలో ఒక ఎడ్ల బండి అటుగా వెళ్తుండగా గమనించిన కారు యజమాని, ఎడ్ల బండి యజమాని వద్దకు వెళ్లి సహాయం కోరాడు. అతను అంగీకారం తెలపడంతో ఖరీదైన ఆ కారుకు తాడు కట్టారు. ఇసుకలో చిక్కుకున్న దానిని ఎద్దుల బండి సహాయంతో బయటకు లాగారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం నెట్టింటా తెగ వైరల్ అవుతోంది.

# సింగర్ శివశ్రీని పెళ్లాడనున్న ఎంపీ తేజస్వి సూర్య

**మార్చి 24న బెంగళూరులో వివాహం**

**వివరాలు వెల్లడించిన తేజస్వి**



**బెంగళూరు:** దేశంలోనే అత్యంత పిన్న వయస్సు ఎంపీలలో ఒకరిగా తేజస్వి సూర్యకు గుర్తింపు ఉంది. ప్రస్తుతం ఈయన బెంగళూరు సౌత్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి బీజేపీ తరపున వరుసగా రెండోసారి గెలిచి ఎంపీగా కొనసాగుతున్నారు. అదే విధంగా 2020 నుంచి భారతీయ జనతా యువ మోర్చా జాతీయ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. టీవీ డిబేట్లలో పాల్గొని తన వాక్చాతుర్యంతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. అయితే, ఈయన తాజాగా శుభవార్త చెప్పారు. త్వరలోనే ఓ ఇంటివారు కాబోతున్నారు. చెన్నైకి చెందిన ప్రముఖ గాయని, శాస్త్రీయ సంగీతం, భరతనాట్య కళాకారిణి అయిన శివశ్రీ స్కంద ప్రసాద్‌ను ఈయన పెళ్లి చేసుకోబోతున్నారు. ఈ విషయాన్ని ఎంపీ తేజస్వి సూర్యనే ప్రకటించారు. మార్చి 24న బెంగళూరులోనే వీరి వివాహం జరగనుంది. శివశ్రీ శాస్త్ర యూనివర్సిటీ నుంచి బయో ఇంజినీరింగ్ పూర్తి చేశారు. మద్రాస్ యూనివర్సిటీ నుంచి భరతనాట్యంలో ఎంఏ, మద్రాస్ సంస్కృత కాలేజీలో సంస్కృతంలో ఎంఏ పట్టా పుచ్చుకున్నారు. పొన్నియిన్ సెల్వన్ పార్ట్ 2లో కన్నడ వర్షన్‌లో శివశ్రీ ఓ పాట ఆలపించిన విషయం తెలిసిందే. ఆమె యూట్యూబ్ చానెల్‌కు భారీగా సంఖ్యలో సబ్‌స్క్రైబర్స్ ఉన్నారు.

# ఓట్లు కొనేందుకు ఆర్ఎస్ఎస్ మద్దతిస్తుందా?

**మోహన్ భగవత్ కు కేజ్రీవాల్ లేఖ**



**ఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీలో ఎన్నికలు సమీపిస్తున్నాయి. ఈ క్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్), బీజేపీ మధ్య మాటల యుద్ధం తీవ్ర స్థాయిలో కొనసాగుతూ ఉంది. ఈ నేపథ్యంలో బీజేపీ సైద్ధాంతిక మాతృసంస్థ ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్‌కు ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ తాజాగా లేఖ రాశారు. కొత్త ఏడాది ఆరంభమైన బుధవారం, బీజేపీ రాజకీయాలకు సంబంధించి ఆయన పలు ప్రశ్నలు సంధించారు. బీజేపీ తప్పులకు ఆర్ఎస్ఎస్ మద్దతిస్తుందా? అంటూ కేజ్రీవాల్ నిలదీశారు. 'బీజేపీ నేతలు బహిరంగంగా డబ్బులు పంచుతున్నారు. ఈ విధంగా ఓట్లు కొనేందుకు ఆర్ఎస్ఎస్ మద్దతిస్తుందా? దళిత, పూర్వాంచల్ ప్రజల ఓటర్లను పెద్ద ఎత్తున ఓటరు జాబితాల నుంచి తొలగిస్తున్నారు. ప్రజాస్వామ్యానికి ఇది మంచిదని ఆర్ఎస్ఎస్ భావిస్తుందా? ప్రజాస్వామ్యాన్ని బీజేపీ నిర్వీర్యం చేస్తోందా?' అంటూ కేజ్రీవాల్ ఆ లేఖలో నిలదీశారు. కాగా, కేజ్రీవాల్ లేఖపై బీజేపీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్ఎస్ఎస్ కు లేఖ రాయడాన్ని తప్పుబట్టింది. 'అబద్ధాలు, మోసం అనే మీ తప్పుడు అలవాట్లను వదిలిపెట్టి మీలో అర్థవంతమైన మార్పు తీసుకువస్తారని ఆశిస్తున్నాం' అంటూ ఢిల్లీ బీజేపీ అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవా అన్నారు. ఈ మేరకు అరవింద్ కేజ్రీవాల్‌కు తాను లేఖ రాసినట్లు వీరేంద్ర తెలిపారు.

# అత్తింటి వారితో వివాదం

**పోలీస్ స్టేషన్ వద్ద నిప్పంటించుకున్న వ్యక్తి**



**యూపీ:** అత్తింటి వారితో వివాదం నేపథ్యంలో ఉత్తరప్రదేశ్ కు చెందిన ఓ వ్యక్తిపై పలు కేసులు నమోదయ్యాయి. దీంతో పోలీసులు తనను వేధిస్తున్నారంటూ ఆరోపిస్తూ ఆ వ్యక్తి పోలీస్ స్టేషన్ వద్ద నిప్పంటించుకున్నాడు. పోలీసులు వెంటనే స్పందించి మంటలను ఆర్పివేశారు. తీవ్రంగా కాలిన గాయాలైన అతడిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని బదౌన్ జిల్లాలో ఈ సంఘటన చోటు చేసుకుంది. నైసరై ప్రాంతానికి చెందిన గల్ఫామ్ అనే వ్యక్తికి భార్యతో విభేదాలు వచ్చాయి. దీంతో ఆమె తన పుట్టింట్లో నివసిస్తున్నది. డిసెంబర్ 30న అతడు తన అత్తవారింటికి వెళ్లాడు. ఈ నేపథ్యంలో భార్య ఆ వ్యక్తిపై వేధింపుల కేసు పెట్టింది.

కాగా, అత్తింటి వారితో వివాదం నేపథ్యంలో పలు కేసులున్న గల్ఫామ్, బుధవారం ఉదయం స్థానిక పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నాడు. అక్కడికి వచ్చిన అతడు తన ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్నాడు. ఇది గమనించిన పోలీసులు పరుగున అతడి వద్దకు చేరుకుని మంటలను ఆర్పివేశారు. అనంతరం అతడిని జిల్లా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మరోవైపు అత్తమామలు తనను బంధించారని, మొబైల్ ఫోన్, డబ్బు, ఈఆటోను లాక్కున్నారని గల్ఫామ్ ఆరోపించాడు. తనపై పలు కేసులు నమోదు చేయడంతో స్టేషన్ హౌస్ ఆఫీసర్, సిటీ సర్కిల్ ఆఫీసర్‌తోపాటు స్థానిక ఎమ్మెల్యే తనను వేధిస్తున్నారని అతడు వాపోయాడు. ఇదిలా ఉంటే.. అతను నిప్పంటించుకున్న వీడియో క్లిప్ సోషల్ మీడియాలో భారీగా వైరల్ అవుతుంది.


# ఏపీలో జల్లికట్టు ప్రారంభం

**చూసేందుకు భారీగా ఎగబడిన ప్రజలు**


**ఏపీ:** సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించే జల్లికట్టు(కోడెద్దుల పరుగు పందెం) సంబరాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముందుగానే ప్రారంభమయ్యాయి. బుధవారం ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ప్రారంభమయ్యాయి. ఈ సంబరాలు నెలరోజుల పాటు కొనసాగనున్నాయి. తమిళనాడు సంస్కృతిలో భాగమైన జల్లికట్టు సమీప జిల్లాల వాసులు కూడా కొన్నేళ్ల నుంచి జల్లికట్టును నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఎద్దులను పరుగుకు వదిలే ముందు వాటి కొమ్ములకు బహుమతులు కట్టి ముందుకు వదులుతారు. కొమ్ములకు కట్టిన ఆ బహుమతులను లాక్కోవడం కోసం ప్రాంగణంలో యువత పెద్ద ఎత్తున పోటీ పడుతుంటారు. దీనిని చూసేందుకు ప్రజలు భారీగా వస్తుంటారు. అయితే, ప్రతి సంవత్సరం జనవరి 1న ఘనంగా నిర్వహించి ప్రతిరోజు సంబరాలను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. చిత్తూరు జిల్లా పలమనేరు నియోజకవర్గం బైరెడ్డిపల్లి మండలం గౌనీతిమ్మేపల్లి గ్రామంలో నిర్వహించిన కోడెద్దుల పరుగు పందెంను(జల్లికట్టు) తిలకించడానికి ప్రజలు భారీగా తరలివచ్చారు.

# అత్యంత వేడి సంవత్సరంగా 2024

**124 ఏళ్లలో ఇదే అత్యంత వేడి ఏడాది.. వెల్లడించిన వాతావరణ కేంద్రం**



2024 సంవత్సరానికి సంబంధించి భారత వాతావరణ కేంద్రం కీలక విషయాన్ని వెల్లడించింది. 1901 నుంచి గడిచిన 124 ఏళ్లలో 2024 అత్యంత వేడి సంవత్సరంగా నిలిచిందంటూ పేర్కొంది. 2024లో నేలపై కనిష్ఠ ఉష్ణోగ్రతల సగటు సాధారణ సగటు కంటే 0.65 డిగ్రీ సెల్సియస్ ఎక్కువగా ఉందని వెల్లడించింది. 1901 నుంచి 2020 వరకు నమోదైన దీర్ఘకాలిక సగటు కంటే ఇది చాలా ఎక్కువని వాతావరణ కేంద్రం తెలిపింది. అందుకే 2024 ఏడాది గత 124 ఏళ్లలో అత్యంత వేడి సంవత్సరంగా నిలిచిందని వివరించింది. ఈ నేపథ్యంలో ఇప్పటివరకు అత్యంత వేడి సంవత్సరంగా నమోదై ఉన్న 2016 రెండో స్థానానికి వెళ్లిపోయిందని తెలిపింది. 2016లో నేలపై సాధారణ కనిష్ఠ సగటు ఉష్ణోగ్రత కంటే 0.54 సెల్సియస్ ఎక్కువగా నమోదైందనట్లు వివరించారు. వరల్డ్ వెదర్ అట్రిబ్యూషన్, క్లైమేట్ సెంట్రల్ అనే రెండు వాతావరణ శాస్త్రవేత్తల బృందాలు ప్రతి సంవత్సరం ఉష్ణోగ్రత రిపోర్టులను అందిస్తాయి. 2024లో మొత్తం 41 కిపైగా రోజులు ప్రమాదకరమైన వేడి కలిగిన రోజులుగా రికార్డయ్యాయని వాతావరణ శాస్త్రవేత్తలు పేర్కొన్నారు.



# మణిపూర్‌లో మళ్లీ బాంబుల మోత

**కాల్పులు జరిపిన మిలిటెంట్లు**

**భయంతో పరుగులు తీసిన జనాలు**

**ఇంఫాల్:** మణిపూర్ రాష్ట్రంలో ఆందోళనకర పరిస్థితులు ఇప్పట్లో తగ్గుముఖం పట్టేలా కనిపించడంలేదు. నూతన సంవత్సరం తొలిరోజే ఇంఫాల్ వెస్ట్ జిల్లాలో బాంబుల మోతతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కదంగ్ బండ్ లో బుధవారం తెల్లవారుజామున మిలిటెంట్ల దాడి జరిగింది. అత్యాధునిక ఆయుధాలతో కాల్పులు జరపడమే కాకుండా బాంబులను కూడా విసిరినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో అక్కడి ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లారు. ఈ విషయమై పోలీసులు మాట్లాడుతూ.. మిలిటెంట్ల దాడిలో ప్రాణ నష్టం జరగలేదన్నారు. ఆ ప్రాంతంలో అదనపు బలగాలను మోహరించినట్లు వెల్లడించారు. ఇదిలా ఉంటే నూతన సంవత్సరం వేళ ఆ రాష్ట్ర సీఎం బీరేన్ సింగ్ ఇటీవలే స్పందించారు. మణిపూర్ లో ఆందోళనకర పరిస్థితుల నేపథ్యంలో ఆ రాష్ట్ర ప్రజలకు ఆయన క్షమాపణలు తెలిపారు. త్వరలో శాంతి నెలకొంటుందని ఆకాంక్షించారు. అయితే, సీఎం ఆకాంక్షించిన కొన్ని గంటల్లోనే మిలిటెంట్ల దాడి జరగడం గమనార్హం.

# హమస్ కమాండర్ అబ్దల్ హదీ సబా హతం

**తాజాగా వెల్లడించిన ఇజ్రాయెల్ సైన్యం**



**ఇజ్రాయెల్:** ఇజ్రాయెల్ - హమాస్ మధ్య ఉద్రిక్త వాతావరణం కొనసాగుతున్న విషయం తెలిసిందే. తాజాగా ఇజ్రాయెల్ కీలక ప్రకటన చేసింది. అక్టోబర్ 7 నాటి దాడుల కీలక సూత్రధారి అబ్దల్ హదీ సబాను హతమార్చినట్లు ఇజ్రాయెల్ సైన్యం పేర్కొంది. ఖాన్ యూనిస్‌లోని మానవతా సాయం పొందుతున్న అబ్దల్ హదీ.. ఇటీవల జరిపిన డ్రోన్ దాడుల్లో మృతిచెందినట్లు తెలిపింది. అబ్దల్ అనేక ఉగ్రవాద దాడులకు నాయకత్వం వహించారని, అక్టోబర్ 7 నాటి దాడులకు కారకులైన వారిని తుద ముట్టించేందుకు తమ ఆపరేషన్ కొనసాగుతోందంటూ ఇజ్రాయెల్ సైన్యం ఆ ప్రకటనలో పేర్కొంది. ఇదిలా ఉంటే.. గతేడాది జనవరిలో హమాస్ నాయకుడు సలేహ్ అరౌరీని తామే హతమార్చామని ఇజ్రాయెల్ ధ్రువీకరించింది. లెబనాన్‌పై జరిగిన దాడుల్లో హమాస్ డిప్యూటీ పొలిటికల్ హెడ్, మిలిటెంట్ వింగ్ వ్యవస్థాపకులు అరౌరీతో సహా మరో ఐదుగురు హతమయ్యారు. 2023 అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై హమాస్ దాడికి పాల్పడడంతో సుమారు 1200 మందికి పైగా మృతిచెందారు. 251 మందిని బంధించి గాజాకి తీసుకెళ్లింది. ఇంకా 97 మంది హమాస్ చెరలోనే ఉన్నారు. అదేవిధంగా పలు ఘటనల్లో మరికొందరు ప్రాణాలు కోల్పోయారు. హమాస్ దాడికి ప్రతీకారంగా ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో ఇప్పటివరకు 45,541 మంది మృతి చెందారు. 1,08,338 మందికి గాయాలయ్యాయని పాలస్తీనా ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది.



# దీదీని జైలుకు పంపడం ఖాయం

**అధికారంలోకి రాగానే మేం చేసే మొదటి పని ఇదే**

**బీజేపీ నేత సువేందు**

**కోల్‌కతా:** పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీపై బీజేపీ నేత సువేందు అధికారి పలు వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే ప్రస్తుత ముఖ్యమంత్రి మమతా బెనర్జీని జైలుకు పంపడం ఖాయమంటూ బీజేపీ నేత సువేందు అధికారి వ్యాఖ్యానించారు. గత ఏడాది ఆరంభంలో స్థానిక టీఎంసీ నేత షాజహాన్ షేక్ భూఆక్రమణ, మహిళలపై లైంగిక వేధింపులకు నిరసనగా సందేశ్‌ఖాలీలో మహిళలు చేసిన నిరసన, 24 పరగణాల జిల్లాలోని ఒక గ్రామంలో మమతా బెనర్జీ పర్యటన తదితర విషయాల గురించి ఆయన ప్రస్తావించారు. తాము అధికారంలోకి వస్తే దీనిపై ఒక కమిషన్ వేసి పూర్తి స్థాయిలో విచారణ జరుపుతామన్నారు. సందేశ్‌ఖాలీలో ఆందోళన చేసిన మహిళలను అరెస్ట్ చేసిన మమతా బెనర్జీని కూడా జైలుకు పంపుతామని ఆయన వ్యాఖ్యానించారు.

# నా కూతురు తల్లి లాలను మిస్సవుతోంది

**ఉరిశిక్ష పడిన నర్సు భర్త ఆవేదన**

**నిమిషాను కాపాడేందుకు ప్రయత్నిస్తున్న కేంద్రం**



**యెమెన్:** యెమెన్ లో హత్య కేసులో దోషిగా తేలి, ఉరిశిక్ష పడిన కేరళ నర్సు నిమిషా ప్రియను కాపాడేందుకు భారత ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తున్న విషయం తెలిసిందే. హతుడి కుటుంబాన్ని ఒప్పించి నిమిషాను ఉరిశిక్ష నుంచి తప్పించేందుకు కృషి చేస్తున్నది. ఈ నేపథ్యంలో తన భార్య క్షేమంగా స్వదేశానికి తిరిగొస్తుందని నిమిషా భర్త టామీ థామస్ ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. తన కూతురు తల్లి లాలనను, ప్రేమను మిస్సవుతున్నదని అన్నారు. గతంలో తల్లితో గడిపిన రోజులను గుర్తుచేసుకుంటూ తీవ్ర ఆవేదన చెందుతున్నదని ఆయన తెలిపారు. కాగా, నర్సు నిమిషా ప్రియ.. 2008లో కూలీలుగా జీవనం గడుపుతున్న తన తల్లిదండ్రులను ఉన్నత స్థితిలో చూడాలనే కోరికతో యెమెన్‌కు వెళ్లింది.

అక్కడ పలు ఆస్పత్రుల్లో పనిచేసింది. ఆ తర్వాత యెమెన్‌కు చెందిన తలాల్ అబ్దో మహదీతో కలిసి సొంతంగా క్లినిక్‌ను ఏర్పాటు చేసింది. ఆ తరువాత అబ్దోతో గొడవలు జరగడంతో స్వదేశానికి తిరిగిరావాలని భావించింది. కానీ, నిమిషా ప్రియ పాస్‌పోర్టును తిరిగిచ్చేందుకు అబ్దో నిరాకరించాడు. ఈ క్రమంలో అతడికి మత్తుమందు ఇచ్చి పాస్‌పోర్టు తిరిగి తీసుకోవాలని భావించింది. అనుకున్నట్టే ప్లాన్ అమలుచేసింది. అయితే దురదృష్టవశాత్తు మత్తు డోస్ ఎక్కువై అబ్దో మృతిచెందాడు. దీంతో ఆమెపై హత్య కేసు నమోదైంది. ఆమె హత్య చేసినట్లుగా ట్రయల్ కోర్టు నిర్ధారించి ఉరిశిక్ష విధించింది. దీంతో నిమిషా సుప్రీంకోర్టుకు వెళ్లింది. అక్కడ కూడా నిమిషాకు నిరాశే ఎదురైంది. ట్రయల్ కోర్టు తీర్పును సుప్రీంకోర్టు సమర్థించింది. చివరికి యెమెన్ అధ్యక్షుడిని క్షమాభిక్ష కోరగా.. అతడు కూడా క్షమాభిక్ష పిటిషన్‌ను తిరస్కరించాడు. దీంతో నిమిషా ప్రియకు ఉరి ఖరారైంది. ఇక హతుడు అబ్దో కుటుంబం పరిహారానికి అంగీకరించి క్షమిస్తే తప్ప ఆమెకు ఉరి తప్పేలా లేదు. ఈ క్రమంలోనే హతుడి కుటుంబాన్ని ఒప్పించేందుకు కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తుంది.

# యూపీలో దారుణం


**తల్లి సహా నలుగురు చెల్లెళ్ల హత్య.. నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసులు**




**యూపీ:** నూతన సంతవ్సర వేడుకల వేళ యూపీలో దారుణం చోటు చేసుకుంది. కుటుంబ వివాదాల కారణంగా ఓ వ్యక్తి తన తల్లి, నలుగురు చెల్లెళ్లను హత్య చేశాడు. ఈ ఘటనకు సంబంధించి వివరాల్లోకి వెళితే.. ఉత్తరప్రదేశ్ లోని లక్నోలో ఉన్న ఓ హోటల్ కు అర్షద్ అనే వ్యక్తి తన కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లాడు. ఆ హోటల్ లో ఆ వ్యక్తి దారుణానికి పాల్పడాడు. తన తల్లి, నలుగురు చెల్లెళ్లను దారుణంగా హత్య చేశాడు. ఇది గమనించిన హోటల్ సిబ్బంది.. ఈ ఘటనకు సంబంధించి పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే పోలీసులు అక్కడికి చేరుకుని నిందితుడిని అరెస్ట్ చేశారు. ఘటనకు సంబంధించి పోలీసులు విచారించగా, కుటుంబ వివాదాల కారణంగానే వారిని హతమార్చినట్లు నిందితుడు ప్రాథమికంగా అంగీకరించినట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తును ప్రారంభించిన పోలీసులు.. ఈ ఘటనపై పూర్తి దర్యాప్తు అనంతరం మరిన్ని వివరాలను వెల్లడిస్తామంటూ పేర్కొన్నారు.

# ఈ కొత్త ఏడాదిలో ఈ తప్పులు మాత్రం అస్సలు చేయకండి!

కొత్త ఏడాది వస్తోందంటే చాలు.. మనలో చాలామంది ఏవేవో తీర్మానాలు చేసేస్తూంటాం. జనవరి మొదలు ఇది చేసేద్దాం.. అది చేసేద్దాం అని ఎన్నో కలలు, దృఢ నిర్ణయాలు తీసుకుంటాం. అయితే వాటిల్లో 80 శాతానికిపైగా నిర్ణయాలు మొదటి నెల ముగిసేలోగానే అటకెక్కేస్తాయి. అలాంటి వాటిల్లో డబ్బులు ఆదా చేయాలనేది కూడా ప్రధానంగా ఉంటుంది. కానీ ఖర్చు చేసే విషయంలో మాత్రం వెనక్కి తగ్గం. అలా అదనపు ఆదాయం, ఖర్చుల నియంత్రణలో క్రమశిక్షణ పాటించకపోతే ఇబ్బందులు తప్పవు. అందుకే ఈ నూతన సంవ త్సరంలో ఈ పొరపాట్లు అస్సలు చేయకండి.



**ప్లానింగ్‌పై అశ్రద్ధా..**

ప్రతీ ఒక్కరికీ ప్లాన్ తప్పక అవసరం. ఈ ఏడాది ప్రపంచమంతటా ఉద్యోగ కోతలు, మాం ద్యం, ద్రవ్యోల్బణమే. ఏ రంగం లో పనిచేస్తున్నా.. వీటి ప్రభావం నుంచి బయటపడే అవకాశం మాత్రం లేదు. అందుకే వచ్చే ఏడాది ఆరంభంలో మనం చేసే కొద్దిపాటి ప్లానింగ్ మనల్ని, మన కుటుంబ సభ్యుల్ని కాస్త నిబ్బరంగా ఉంచుతుంది. చక్కని ఆర్థిక ప్రణాళికతో రాబోయే సమస్యల్ని సులభంగా అధిగమించవచ్చు.

**బీమా కవరేజీ**

ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని దుస్థితిలో ఇప్పుడు మానవ జాతి పడిందంటే ఎంతమాత్రం అతిశయోక్తి కాదు. ఆరోగ్యంగానే ఉన్నాం.. ఏమవుతుందిలే అన్న దీమా అస్సలు పనికిరాదు. కరోనా దెబ్బకు ఎంతోమంది మంచంపట్టారు. అందుకే ఆరోగ్య బీమాలు తప్పనిసరి. ముఖ్యంగా ఫ్యామిలీ ఫ్లోటర్ హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీని కనీసం పది లక్షలకైనా తీసుకోవాలి. జీవిత బీమా విషయంలో కూడా అజాగ్రత్త వద్దు. మనీబ్యాక్ గురించి వెంపర్లాడకుండా ప్యూర్ టర్మ్ ఇన్సూరెన్స్ తీసుకోండి. మీ ఏడాది జీతానికి పదిరెట్ల కవరేజీ ఉండేలా చూసుకోండి. అంటే మీకు ఏడాదికి రూ.6 లక్షల జీతం ఉంటే.. రూ.60 లక్షలకు పాలసీ తీసుకోండి.

**అత్యవసర నిధి**

గడిచిన 23 ఏండ్లుగా ప్రతీ ఒక్కరి ఆదాయం లోనూ ఒడిదుడుకులు సాధారణమైపోయాయి. వ్యయ నియంత్రణలో భాగంగా సంస్థలు ఉద్యోగులను తొలగిస్తుండగా, మార్కెట్‌లో నెలకొన్న అనిశ్చితితో వ్యాపారాలు మందగించిన పరిస్థితి. అందుకే 6 నెలలకు సరిపడా అత్యవసర నిధిని ఏర్పాటు చేసుకోవడం ఉత్తమం. నెలనెలా ఇంత మొత్తం ఖచ్చితంగా ఉండి తీరాల్సిందే అని అనుకునేంత నగదునైనా సరే పక్కన ఉంచుకోండి. దీని వల్ల ఆకస్మిక ఆర్థిక సమస్యల నుంచి గట్టెక్కుతాం.

**ఆర్థిక క్రమశిక్షణ**

ఆర్థిక క్రమశిక్షణ అందరికీ తప్పనిసరి. అదుపు తప్పిన ఖర్చులు పతనానికే దారితీస్తాయి. మితిమీరిన రుణాలు మిమ్మల్ని అప్పుల ఊబిలోకి దింపడమేగాక, మీ రుణ చరిత్రనూ మసకబారుస్తాయి. ముఖ్యంగా క్రెడిట్ స్కోర్ రిస్కులో పడుతుంది. అయితే అప్పుల బాధ, క్రెడిట్ కార్డ్ డిఫాల్ట్స్, ఈఎంఐ బౌన్సులు లేకపోతే క్రెడిట్ స్కోర్ సురక్షితమే. కానీ ఈ స్కోర్ పడిపోతూ వస్తోందంటే.. మీలో ఆర్థిక క్రమశిక్షణ కట్టు తప్పుతోందని అర్థం. అందుకే కనీసం మన క్రెడిట్ స్కోర్ 800కంటే పైనే ఉండేలా చూసుకోవాలి. ఎంత ఎక్కువగా ఈ స్కోర్ ఉంటే.. అంత ఈజీగా, తక్కువ వడ్డీరేట్లకే మనకు రుణాలు లభిస్తాయని అర్థం.

**ఇంటి కొనుగోలు**

నూతన సంవత్సరంలో సొంతింటి కల సాకారాన్ని కూడా లక్ష్యంగా పెట్టుకోవచ్చు. అదనపు ఆదాయాలపై దృష్టిపెట్టి ఈ లక్ష్యాన్ని సాధించే దిశగా ముందుకెళ్లండి. అయితే స్థోమతకు మించి ఇండ్ల కొనుగోళ్లకు దిగడం ప్రమాదకరం. మీ బడ్జెట్‌లో కొనుక్కోవడం ఉత్తమం. ఇక గత ఆరు నెలల్లో ఆర్బీఐ 2.25 శాతం వడ్డీరేట్లను పెంచింది. దీంతో ఇప్పటికే ఇండ్ల రుణాలు తీసుకున్నవారిపై పెను భారమే పడింది. అయితే మీ హౌజింగ్ లోన్ టెన్యూర్ ఎంత పెరిగిందో ఒక్కసారి చెక్ చేసుకోండి. పెరిగిన భారం తగ్గించుకోవడానికి సాధ్యమైనంత వరకు ప్రీపేమెంట్స్ చేయండి.

**పెట్టుబడులు**

మనం ఖర్చు చేయగా మిగిలిన ఎంతోకొంత మొత్తాలను పెట్టుబడులుగా పెడ్తూంటాం. అయితే రియల్ రేట్ ఆఫ్ రిటర్న్ ఎంత ఉందో ఎప్పుడైనా గమనించారా? ఫిక్స్‌డ్ డిపాజిట్ల ద్వారా ఏడాదికి 8 శాతం వడ్డీ లభిస్తోందని అనుకుందాం. ఇందులో నుంచి ద్రవ్యోల్బణం కింద 6శాతం తీసేయాల్సి ఉంటుంది. పైన చెప్పిన పరిస్థితుల్లో రియల్ రేట్ ఆఫ్ రిటర్న్ కేవలం 2 శాతం మాత్రమే. అందుకే ఇన్‌ఫ్లేషన్‌ను బీట్ చేసేలా రిటర్నులు ఉండాలి.


# డిసెంబర్ జీఎస్టీ వసూళ్లు రూ.1.77 లక్షల కోట్లు.. ఏడాదితో 7.3 శాతం వృద్ధి..!




డిసెంబర్ నెలలో జీఎస్టీ చెల్లింపులు రూ.1.77 లక్షల కోట్లకు చేరుకున్నాయి. వరుసగా పదో నెల జీఎస్టీ వసూళ్లు రూ.1.7 లక్షల కోట్ల మార్కును దాటాయని కేంద్ర ఆర్థికశాఖ వెల్లడించింది. 2023 డిసెంబర్ నెలతో పోలిస్తే గత నెలలో జీఎస్టీ వసూళ్లు 7.3 శాతం వృద్ధి చెందాయి. 2023 డిసెంబర్‌లో రూ.1.65 లక్షల కోట్ల వసూళ్లు జరిగాయి. కానీ, 2024 ఏప్రిల్‌లో జీఎస్టీ వసూళ్లు రూ.2.1 లక్షల కోట్లు, నవంబర్ వసూళ్లు రూ.1.82 లక్షల కోట్ల కంటే తక్కువే. ఏడాది ప్రాతిపదికన 8.5 శాతం జీఎస్టీ వసూళ్లు పెరిగాయి. దేశీయంగా జీఎస్టీ వసూళ్లు 8.4 శాతం పెరిగి రూ.1.32 లక్షల కోట్లు నమోదయ్యాయి. వస్తువుల దిగుమతిపై పన్ను ఆదాయం సుమారు నాలుగు శాతం పెరిగి రూ.44,268 కోట్లకు చేరుకున్నది. నెలలో జీఎస్టీ చెల్లింపులు రూ.1.77 లక్షల కోట్లకు చేరుకున్నాయి. వరుసగా పదో నెల జీఎస్టీ వసూళ్లు రూ.1.7 లక్షల కోట్ల మార్కును దాటాయని కేంద్ర ఆర్థికశాఖ వెల్లడించింది. 2023 డిసెంబర్ నెలతో పోలిస్తే గత నెలలో జీఎస్టీ వసూళ్లు 7.3 శాతం వృద్ధి చెందాయి. 2023 డిసెంబర్‌లో రూ.1.65 లక్షల కోట్ల వసూళ్లు జరిగాయి. కానీ, 2024 ఏప్రిల్‌లో జీఎస్టీ వసూళ్లు రూ.2.1 లక్షల కోట్లు, నవంబర్ వసూళ్లు రూ.1.82 లక్షల కోట్ల కంటే తక్కువే. ఏడాది ప్రాతిపదికన 8.5 శాతం జీఎస్టీ వసూళ్లు పెరిగాయి. దేశీయంగా జీఎస్టీ వసూళ్లు 8.4 శాతం పెరిగి రూ.1.32 లక్షల కోట్లు నమోదయ్యాయి. వస్తువుల దిగుమతిపై పన్ను ఆదాయం సుమారు నాలుగు శాతం పెరిగి రూ.44,268 కోట్లకు చేరుకున్నది.

సెంట్రల్ జీఎస్టీ వసూళ్లు రూ.32,836 కోట్లు, స్టేట్ జీఎస్టీ వసూళ్లు రూ.40,499 కోట్లు, ఇంటిగ్రేటెడ్ ఐజీఎస్టీ వసూళ్లు రూ.47,783 కోట్లు, సెస్ రూ.11,471 కోట్లు వసూలు అయ్యాయి. అంతకు ముందు నవంబర్ నెలలో జీఎస్టీ వసూళ్లు రూ.1.81 లక్షల కోట్లు (8.5 శాతం వృద్ధి) నమోదైంది. 2024 ఏప్రిల్ నెలలో రూ.2.10 లక్షల కోట్ల తర్వాత నవంబర్ నెల జీఎస్టీ వసూళ్లు అత్యధికం. ఇక డిసెంబర్ నెలలో జీఎస్టీ రీఫండ్స్ రూ.22,490 కోట్లు చేసినట్లు కేంద్ర ఆర్థికశాఖ తెలిపింది. 2023 డిసెంబర్ తో పోలిస్తే 31 శాతం ఎక్కువ. రీఫండ్స్ సర్దుబాటుతో డిసెంబర్ నెలలో నికర జీఎస్టీ వసూళ్లు 3.3 శాతం వృద్ధితో రూ.1.54 లక్షల కోట్లకు చేరుకున్నాయి.

## ఈజీ మై ట్రిప్ సీఈఓ నిషాంత్ పిట్టి రాజీనామా.. సోదరుడు రికాంత్‌కు బాధ్యతలు..!




విమానం, రైలు, బస్సు ప్రయాణాల కోసం ఆన్‌లైన్‌లో టికెట్లు బుక్ చేసుకునేందుకు తీసుకొచ్చిన ఈజీ మై ట్రిప్ అనే సంస్థ కోఫౌండర్ నిషాంత్ పిట్టి.. కంపెనీ సీఈఓగా వైదొలిగారు. వ్యక్తిగత కారణాల రీత్యా ఆయన వైదొలిగారని, ఈ నిర్ణయం జనవరి ఒకటో తేదీ నుంచి అమల్లోకి వస్తుందని ఎక్స్చేంజ్ ఫైలింగ్‌లో ఈజీ మై ట్రిప్ తెలిపింది. ప్రస్తుతం సంస్థ సీఎఫ్ఓగా ఉన్న మరో కోఫౌండర్ నిషాంత్ పిట్టి సోదరుడు రికాంత్ పిట్టిని తక్షణం సీఈఓగా నియమిస్తున్నట్లు కంపెనీ పేర్కొంది. కంపెనీ సీఈఓగా రికాంత్ పిట్టే.. సంస్థ స్ట్రాటజిక్ ఇన్షియేటివ్స్, డ్రైవ్ ఇన్నోవేషన్, కస్టమర్ ఎక్స్ పీరియన్స్ పెంచుతూ ఈజీ మై ట్రిప్ స్థానాన్ని బలోపేతం చేస్తారని ఎక్స్చేంజ్ ఫైలింగ్ లో వెల్లడించింది. ఇంతకు ముందు నిషాంత్ పిట్టి.. సంస్థలో తన వాటాను విక్రయిస్తున్నట్లు వార్తలొచ్చాయి. 2024 డిసెంబర్ 31న సంస్థలోని ఆయన షేర్లు బ్లాక్ ట్రేడ్ ద్వారా రూ.78,32 కోట్లకు విక్రయించారు. 4.99 కోట్ల షేర్లు (1.41 శాతం వాటా) అప్ లోడ్ చేశారు. ఈజీ మై ట్రిప్ బ్రాండ్ మాతృసంస్థ ఈజీ ట్రిప్ ప్లానర్. తాజా నిర్ణయంతో కంపెనీలో పిట్టి యాజమాన్యం వాటా 12.8 శాతానికి, కంబైన్డ్ ప్రమోటర్ వాటా 50.38 నుంచి 48.97 శాతానికి పడిపోయింది.

# క్రీడా వార్తలు | SPORTS NEWS

# సరికొత్త చరిత్ర సృష్టించిన జస్ప్రీత్ బుమ్రా..

## అత్యధిక రేటింగ్ పాయింట్లు సాధించిన బౌలర్‌గా రికార్డు..!




ఆస్ట్రేలియా గడ్డపై బోర్డర్‌గవాస్కర్ ట్రోఫీలో భాగంగా అద్భుత ప్రదర్శన చేసిన భారత్ మిస్టరీ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా నూతన సంవత్సరం రోజున భారీ ఫీట్‌ను సాధించాడు. తాజాగా టెస్టుల్లో అత్యధిక రేటింగ్ పాయింట్లు సాధించిన భారత బౌలర్‌గా నిలిచాడు. ఐసీసీ బుధవారం టెస్ట్ ర్యాకింగ్స్‌ను విడుదల చేసింది. బౌలర్ల జాబితాలో బుమ్రా అగ్రస్థానంలో నిలిచి.. సరికొత్త చరిత్ర సృష్టించాడు. బాక్సింగ్ డే టెస్టులో బుమ్రా తొమ్మిది వికెట్లు పడగొట్టిన విషయం తెలిసిందే.

**అశ్విన్ అధిగమించిన బుమ్రా**

ఆస్ట్రేలియాతో జరిగిన నాలుగు టెస్టు మ్యాచ్‌ల్లో బుమ్రా 30 వికెట్లు పడగొట్టాడు. దాంతో బుమ్రా రేటింగ్ పాయింట్లు 907కి పెరిగాయి. ఇది భారత క్రికెట్ జట్టు చరిత్రలో ఏ బౌలర్‌కు అయినా అత్యుత్తమ రేటింగ్ పాయింట్స్ కావడం విశేషం. మెల్‌బోర్న్‌లో జరిగిన నాలుగో టెస్ట్‌కు ముందు బుమ్రా 904 పాయింట్లు ఉన్నాయి. అత్యధికంగా రేటింగ్ పాయింట్ల పరంగా మాజీ ఆఫ్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ రికార్డును సమం చేశాడు. 2016లో అశ్వి అత్యధిక రేటింగ్ పాయింట్లు (904) సాధించాడు. తాజాగా బుమ్రా 907 పాయింట్లతో ఆ రికార్డును అధిగమించాడు.

**లెజెండ్స్ జాబితాలో చోటు..**

అత్యధిక రేటింగ్ పాయింట్లు 17వ బౌలర్‌గా బుమ్రా నిలిచాడు. ఇంగ్లండ్ మాజీ స్పిన్నర్ డెరెక్ అండర్‌వుడ్ రికార్డును సమం చేశాడు. ఇంగ్లండ్ ఫాస్ట్ బౌలర్ సిడ్నీ బర్న్స్ (932) రేటింగ్ పాయింట్లతో ఈ ఆల్‌టైమ్ జాబితాలో అగ్రస్థానంలో ఉన్నారు. జార్జ్ లోహ్మాన్ (931), ఇమ్రాన్ ఖాన్ (922), ముత్తయ్య మురళీధరన్ (920) తర్వాతి స్థానాల్లో ఉన్నారు. తాజాగా ర్యాకింగ్స్‌లో ఆస్ట్రేలియా కెప్టెన్ పాట్ కమ్మిన్స్ సైతం ర్యాంకును మెరుగుపరుచుకున్నాడు. నాలుగో టెస్టులో ఆరు వికెట్లు తీసిన ఆసిస్ కెప్టెన్ బౌలర్ల ర్యాకింగ్స్‌లో ఒక స్థానం మెరుగుపరుచుకొని మూడో ప్లేస్‌కి చేరాడు. తొలి స్థానంలో బుమ్రా కొనసాగుతుండగా.. ఆ తర్వాతి స్థానంలో జోష్ హేజిల్‌వుడ్ ఉన్నాడు. కమిన్స్ 15 రేటింగ్ పాయింట్లు పెరిగాయి. టెస్ట్ ఆల్ రౌండర్ ర్యాంకింగ్స్‌లో మూడో స్థానానికి చేరుకున్నాడు. మెల్‌బోర్న్ టెస్టులో బంతితో పాటు బ్యాట్‌తోనూ రాణించాడు.


### టెస్టుల్లో 200 వికెట్లు

ఆస్ట్రేలియాతో జరిగిన నాలుగో టెస్టులో బుమ్రా 200 టెస్టు వికెట్ల క్లబ్‌లో చేరాడు. మ్యాచుల విషయానికి వస్తే.. టెస్టుల్లో భారత్ తరఫున అత్యంత వేగంగా 200 వికెట్లు తీసిన ఆటగాళ్ల జాబితాలో బుమ్రా రెండోస్థానంలో ఉండగా.. ఈ ఘనత సాధించిన తొలి ఫాస్ట్ బౌలర్ బుమ్రా. కేవలం 44 టెస్టుల్లో ఈ ఘనత అందుకోగా.. స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ 37 టెస్టుల్లో 200 వికెట్ల క్లబ్‌లో చేరి.. మొదటి స్థానంలో ఉన్నాడు. బంతులపరంగా టెస్టుల్లో అత్యంత వేగంగా 200 వికెట్లు తీసిన బౌలర్ల జాబితాలో బుమ్రా నాలుగో స్థానంలో ఉన్నాడు. 8484 బంతులు వేసి 200 వికెట్లు తీశాడు. ఈ జాబితాలో పాక్ మాజీ ఆటగాడు వకార్ యూనిస్ అగ్రస్థానంలో ఉన్నాడు.

## నాలుగో స్థానానికి యశస్వీ జైస్వాల్

బాక్సింగ్ డే టెస్టులో భారత జట్టు యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ తన అద్భుతమైన ఇన్నింగ్స్‌తో బ్యాటింగ్ ఆకట్టుకున్నాడు. మెల్‌బోర్న్ టెస్టులో అర్ధ సెంచరీలు చేయగా.. ర్యాకింగ్స్ మెరుగుపరుచుకొని నాలుగో ప్లేస్‌కు చేరుకున్నాడు. ఇంతకు ముందు ఐదోస్థానంలో కొనసాగగా.. వరుస అర్ధ సెంచరీలతో ర్యాంకు మెరుగైంది. ప్రస్తుతం జైస్వాల్ ఖాతాలో 854 రేటింగ్ పాయింట్లు ఉన్నారు. మెల్‌బోర్న్‌లో టెస్టు కెరీర్‌లో తొలి సెంచరీ సాధించిన నితీశ్‌కుమార్‌రెడ్డి బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో 20 స్థానాలు ఎగబాకి 53వ స్థానానికి చేరుకున్నాడు. అయితే బౌలర్ల ర్యాంకింగ్స్‌లో రవీంద్ర జడేజా ఒక స్థానం దిగజారి.. పదో స్థానానికి చేరుకున్నాడు.

## గోవాలో భార్యతో కలిసి ఎంఎస్ ధోనీ డ్యాన్స్..



సినీ, క్రీడా రంగాలకు చెందిన ప్రముఖులంతా ఎంతో ఉత్సాహంగా, ఉల్లాసంగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. విదేశాల్లో కొందరు, స్వదేశంలోని పర్యాటక ప్రాంతాల్లో మరికొందరు, ఇళ్ల దగ్గరే ఇంకొందరు కొత్త సంవత్సర వేడుకలు చేసుకున్నారు. ఈ క్రమంలో భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ ఈసారి న్యూ ఇయర్ సెలెబ్రేషన్స్ గోవాలో చేసుకున్నారు. ధోనీ తన కుటుంబసభ్యులు, దగ్గర బంధువులు, మిత్రులతో కలిసి గోవాలో కొత్త సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు. ఈ వేడుకలకు సంబంధించి పలు వీడియోలు సోషల్ మీడియాలో చక్కెర్లు కొడుతున్నాయి. అందులో ధోనీ తన భార్య సాక్షితో కలిసి డ్యాన్స్ చేసిన వీడియో వైరల్‌గా మారింది. ధోనీ గోవా బీచ్‌లో పార్టీ చేసుకుంటూ, భార్యతో కలిసి స్టెప్పులేయడాన్ని అభిమానులు ఎంజాయ్ చేస్తున్నారు. గోవాలో మోర్జిమ్ బీచ్‌లో జరిగిన వేడుకల్లో ధోనీ పాల్గొన్నారు.

## ఈ నెల 3 నుంచి సిడ్నీ వేదికగా చివరి టెస్ట్

### టీమిండియాకు సవాల్‌గా కాంబినేషన్..!




ఆస్ట్రేలియా వేదికగా జరుగుతున్న ఐదు టెస్టుల బోర్డర్ - గవాస్కర్ ట్రోఫీలో 12 తేడాతో టీమిండియా భారత వెనుకపడింది. జనవరి 3 నుంచి సిడ్నీలో జరుగనున్నది. చివరి టెస్ట్‌లో కాంబినేషన్ టీమిండియాకు సవాల్‌గా మారనున్నది. ఓపెనర్ శుభ్‌మన్ గిల్ నాలుగో టెస్ట్‌కు దూరమైన విషయం తెలిసిందే. ఐదో టెస్టుకు ఆరుగురు స్పెషలిస్ట్ బ్యాట్స్‌మెన్స్‌తో బరిలోకి దిగాలని జట్టు మేనేజ్‌మెంట్ భావిస్తున్నట్లు తెలుస్తున్నది.

**ఆరుగురు స్పెషలిస్ట్ బ్యాటర్స్‌తోనే..**

నాలుగో టెస్టులో ఓటమి తర్వాత టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ విమర్శలు ఎదుర్కొన్నాడు. ప్లేయింగ్ 11 నుంచి గిల్‌ను తప్పించడంపై పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని టీమిండియా నిలబెట్టుకోవడంతో పాటు ప్రపంచ టెస్ట్ చాంపియన్షిప్ (WTC) ఫైనల్ రేసులో నిలవాలంటే.. రోహిత్ జట్టుకు బెస్ట్ ఆప్షన్స్‌ను ఎంచుకోవాల్సి ఉంటుందని విశ్లేషకులు పేర్కొంటున్నారు. భారత కెప్టెన్ సిడ్నీ క్రికెట్ గ్రౌండ్ (SCG)లో తన ఆరుగురు అత్యుత్తమ బ్యాట్స్‌మెన్స్‌ను రంగంలోకి దించాల్సిందేనని చెబుతున్నారు. ఇదే జరిగితే మెల్‌బోర్న్ టెస్టుకు దూరమైన శుభ్‌మన్ గిల్‌కు సిడ్నీ టెస్ట్ ప్లేయింగ్ 11 చోటు దక్కేందుకు మార్గం సుగమం కానున్నది.

**2024 టెస్టుల్లో రాణించిన గిల్..**

గతేడాది 2024లో టెస్టు క్రికెట్‌లో శుభ్‌మన్ గిల్ రాణించాడు. టెస్టుల్లో 866 పరుగులు చేశాడు. గతేడాది అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో యశస్వి జైస్వాల్ తొలిస్థానంలో ఉండగా.. శుభ్‌మన్ గిల్ రెండో స్థానంలో ఉన్నాడు. మెల్‌బోర్న్ టెస్ట్‌లో గిల్‌ను పక్కనపెట్టడానికి గల కారణాలను జట్టు మేనేజ్‌మెంట్ అతనికి తెలిపిందని కెప్టెన్ రోహిత్ తెలిపాడు. ఐదు ఇన్నింగ్స్‌లో కేవలం 31 పరుగులు చేసిన రోహిత.. మొత్తం చివరి 14 ఇన్నింగ్స్‌లో కలిపి 155 పరుగులు మాత్రమే చేశాడు. అయితే, చివరి టెస్ట్ నుంచి రోహిత్ వైదొలిగి గిల్‌కు ఆడే అవకాశం ఉందని తెలుస్తున్నది. ఈ పరిస్థితుల్లో కేఎల్ రాహుల్‌తో కలిసి మళ్లీ ఇన్నింగ్స్‌ను ప్రారంభించే ఛాన్స్ ఉంది. మెల్‌బోర్న్ టెస్టులో ఆల్‌రౌండ్‌గా వాషింగ్టన్ సుందర్‌కు చోటు కల్పించడంతో గిల్ దూరమయ్యాడు. వాషింగ్టన్ సుందర్ మెల్‌బోర్న్ టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో 50 పరుగులు చేసి సత్తా చాటాడు. నితీశ్‌రెడ్డితో కలిసి సెంచరీ భాగస్వామ్యాన్ని నమోదు చేశాడు. అలాగే, తొలి ఇన్నింగ్స్‌లో ఓ వికెట్ తీశాడు. అతనికి ఎక్కువగా బౌలింగ్ చేసే అవకాశం రాలేదు. తొలి ఇన్నింగ్స్‌లో 15 ఓవర్లు, రెండో ఇన్నింగ్స్‌లో నాలుగు ఓవర్లు మాత్రమే బౌలింగ్ చేశాడు.

# గేమ్ ఛేంజర్ ట్రైలర్ టైం ఫిక్స్



రామ్ చరణ్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న సమయంరానే వచ్చేసింది. 'గేమ్ ఛేంజర్ ట్రైలర్ ఎప్పుడు వస్తుందా అని వెయిట్ చేస్తున్న మెగా ఫ్యాన్స్‌కు మేకర్స్ క్రేజీ అప్‌డేట్ ఇచ్చారు. ఈ మూవీ ట్రైలర్‌ను న్యూ ఇయర్ కానుకగా జనవరి 02 సాయంత్రం 5.04 గంటలకు విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా న్యూ ఇయర్ విషెస్ తెలుపుతూ కొత్త పోస్టర్‌ను పంచుకుంది. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తేజ్, దిగ్గజ దర్శకుడు శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న తాజా చిత్రం గేమ్ ఛేంజర్. ఈ సినిమాను అగ్ర నిర్మాత దిల్ రాజు నిర్మిస్తుండగా.. థమన్ సంగీతం అందిస్తున్నాడు. ఈ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. భారీ బడ్జెట్‌తో రాబోతున్న ఈ చిత్రంలో బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ కథానాయికగా నటిస్తుండగా.. సునీల్, ఎస్ జే సూర్య కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే మూవీ నుంచి టీజర్‌తో పాటు పాటలను విడుదల చేయగా.. సూపర్ రెస్పాన్స్‌తో దూసుకుపోతున్నాయి. ఈ నేపథ్యంలోనే ట్రైలర్ కోసం వెయిట్ చేస్తున్నారు అభిమానులు.

## న్యూ ఇయర్ విషెస్ తెలిపిన టాలీవుడ్ సినీ ప్రముఖులు

కొత్త ఏడాదికి స్వాగతం పలుకుతూ టాలీవుడ్ అగ్ర నటులు సోషల్ మీడియా వేదికగా అభిమానులకు శుభాకాంక్షలు తెలియజేశారు. మెగా స్టార్ చిరంజీవి కొత్త ఏడాది సందర్భంగా.. 2024కి వీడ్కోలు చెబుతూ.. 2025కి స్వాగతం.. ఈ కొత్త సంవత్సరం మరింత ప్రకాశవంతంగా విస్తరించాలని, కొత్త ఆశలు, ఆకాంక్షలు సాకారం చేసుకునే శక్తిని అందివ్వాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. భారతీయ సినిమా వైభవం మరింత ప్రకాశవంతంగా విస్తరించాలి. కొత్త సంవత్సరమంతా ప్రేమతో కలిసిమెలిసి ఉంటూ అందరితో ఆనందాన్ని పంచుకోవాలని కోట్లాదిమంది అభిమానులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గ్రెగొరియన్ క్యాలెండర్ ప్రకారం మొదలవుతోన్న నూతన సంవత్సరం సందర్భంగా ప్రతిఒక్కరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు అంటూ ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి నటుడు పవన్ కళ్యాణ్ ఎక్స్ వేదికగా రాసుకొచ్చాడు. పుష్ప 2 సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ న్యూ ఇయర్ విషెస్ తెలుపుతూ.. అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు. నా అభిమానులందరికీ హ్యాపీ న్యూ ఇయర్. లవ్ యూ ఆల్ అంటూ రాసుకొచ్చాడు.






## ఒగ్గు కళాకారుల కథ




ఆమని ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'బ్రహ్మాండ'. తెలంగాణ జానపద కళారూపం ఒగ్గు కథ నేపథ్యంలో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. రాంబాబు దర్శకుడు. దాసరి సురేష్ నిర్మాత. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ సినిమా త్వరలో విడుదలకు సిద్ధమవుతున్నది. దర్శకుడు మాట్లాడుతూ 'తెలుగు సినిమా చరిత్రలో ఒగ్గు కళాకారుల నేపథ్యంలో, వారి సంస్కృతి సంప్రదాయాలను ఆవిష్కరిస్తూ రూపొందిస్తున్న తొలి చిత్రమిది. ఒగ్గు అంటే శివుని చేతిలోని ఢమరుకం అని అర్థం. ఒగ్గు అనే పదం కేవలం తెలంగాణ ప్రాంతంలోనే వినిపిస్తుంది. ఇది అచ్చమైన దేశీపదం. ఆధ్యాత్మిక, థ్రిల్లింగ్ అంశాలతో ఈ సినిమా ఆకట్టుకుంటుంది' అన్నారు. బలగం జయరాం, కొమరక్క, బన్నీ రాజు తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: వరికుప్పల యాదగిరి, కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: రాంబాబు.

## భాగ్యనగరిలో లెనిన్?

'ఏజెంట్' తర్వాత కథల అన్వేషణలో పడ్డ అక్కినేని అఖిల్.. 'వినరో భాగ్యము విష్ణుకథ' దర్శకుడు మురళీకిశోర్ అబ్బూరి చెప్పిన కథ దగ్గర లాక్ అయ్యారట. ఈ కథకు ఆ దర్శకుడు పెట్టుకున్న పేరు 'లెనిన్'. ప్రస్తుతానికి అదే పేరును వర్కింగ్ టైటిల్‌గా చేసుకొని షూటింగ్ కానిచ్చేస్తున్నట్టు సమాచారం. ఈ సినిమా షూటింగ్ రామోజీ ఫిల్మ్ సిటీలో గుట్టుచప్పుడు కాకుండా జరుగుతున్నదట. ఈ సినిమా కథ, కథనాలు వైవిధ్యంగా ఉంటాయని తెలుస్తున్నది. శ్రీలీల కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్‌లో కలిసి అన్నపూర్ణ స్టూడియోస్ నిర్మిస్తున్నదని సమాచారం. ఈ సినిమాకు సంబంధించిన మిగతా వివరాలు తెలియాల్సివుంది.



## ఎట్టకేలకు పట్టాలెక్కుతున్న రాజమౌళి-మహేశ్ ప్రాజెక్ట్.!




టాలీవుడ్ దర్శక దిగ్గజం ఎస్.ఎస్ రాజమౌళి, సూపర్ స్టార్ మహేశ్ బాబు కాంబోలో ఒక సినిమా రానున్న విషయం తెలిసిందే. SSMB29 అంటూ వస్తున్న ఈ ప్రాజెక్ట్ ఎప్పుడు పట్టాలెక్కుతుందా అని అటు బాబు ఫ్యాన్స్‌తో పాటు మూవీ లవర్స్ తెగ ఎదురుచూస్తున్నారు. హాలీవుడ్ సినిమాను తలపించేలా ఈ సినిమా ఉండబోతుందని రాజమౌళి ఈ సినిమా గురించి ఇప్పటికే హింట్ ఇచ్చాడు. దీంతో మూవీ ఎలా ఉండబోతుందని అందరూ ఆసక్తిగా వెయిట్ చేస్తున్నారు. మరోవైపు ఈ సినిమాను రూ.1000 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కించబోతున్నట్లు సమాచారం. అయితే ఈ మూవీ షూటింగ్‌కు సంబంధించి ఒక సాలిడ్ అప్‌డేట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఈ మూవీ జనవరి 2వ తేదీన ప్రారంభించనున్నట్లు టాలీవుడ్‌లో టాక్ నడుస్తుంది. పూజ కార్యక్రమాలను గురువారం నిర్వహించి త్వరలోనే సెట్స్ మీదకి తీసుకువెళ్లబోతున్నట్లు సమాచారం. యాక్షన్ అడ్వెంచర్‌గా రూపొందనున్న ఈ చిత్రంలో ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ నటించబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. కాగా ఈ వార్తలపై మేకర్స్ క్లారిటీ ఇవ్వవలసి ఉంది.

# కొత్త ఏడాదిలో అలరించబోతున్న తొలి చిత్రాలు ఇవే.!





కొత్త సంవత్సరం కొంగొత్త ఆశలు, ఆకాంక్షలతో వచ్చేసింది. అయితే 2024 ఏడాది సినిమా ప్రేక్షకులకు మంచి అనుభవాలను నింపి వెళ్లిన విషయం తెలిసిందే. గుంటూరు కారంతో మొదలైన కొత్త ఏడాది.. ఆ తర్వాత హన్ మాన్, కల్కి, సరిపోదా శనివారం, లక్కీ భాస్కర్, పుష్ప 2 ది రూల్ వంటి సినిమాలతో మర్చిపోలేని జ్ఞాపకాలను మిగిల్చింది. అయితే ఈ ఏడాది కూడా పెద్ద సినిమాలతో పాటు చిన్న సినిమాలు అలరించబోతున్నాయి. ఈ క్రమంలోనే జనవరిలో బాక్సాఫీసు ముందుకు రానున్న చిత్రాలేవో చూసేద్దాం.

### మార్కో

ఈ ఏడాది టాలీవుడ్‌లో తెలుగు సినిమా కాకుండా ఒక మలయాళం డబ్బింగ్ చిత్రం బోణీ కొడుతుంది. మలయాళీ నటుడు ఉన్ని ముకుందన్ ప్రధాన పాత్రలో వచ్చిన తాజా చిత్రం మార్కో. హనీఫ్ అదేని ఈ సినిమాకు దర్శకత్వం వహించగా.. యాక్షన్ జానర్‌లో ఈ సినిమా వచ్చింది. డిసెంబర్ 20న మలయాళంలో విడుదలైన ఈ చిత్రం బ్లాక్ బస్టర్ టాక్ తెచ్చుకోవడమే కాకుండా.. 5 రోజుల్లో రూ.50 కోట్ల వసూళ్లను రాబట్టింది. అయితే ఇదే సినిమాను తెలుగులో విడుదల చేయబోతున్నారు మేకర్స్. ఈ సినిమాను తెలుగులో జనవరి 01న ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చారు మేకర్స్.

### ఐడెంటిటీ

మలయాళ నటుడు టొవినో థామస్, సౌత్ క్వీన్ త్రిష ప్రధాన పాత్రల్లో వచ్చిన చిత్రం 'ఐడెంటిటీ'. అఖిల్ పాల్, అనాస్ ఖాన్ ఈ సినిమాకు సంయుక్తంగా దర్శకత్వం వహించగా.. ఈ చిత్రం జనవరి 02న ప్రేక్షకుల ముందుకు రానుంది.

### గేమ్ ఛేంజర్

ప్రతి సంక్రాంతిలాగే ఈ సంక్రాంతి కూడా రసవత్తరంగా సాగబోతుంది. జనవరి 10న రామ్ చరణ్ గేమ్ ఛేంజర్‌తో మొదలవ్వనున్న ఈ పోటీ తర్వాత వెంకటేశ్, బాలకృష్ణతో పాటు డబ్బింగ్ సినిమాలు రానున్నాయి. రామ్ చరణ్ ప్రధాన పాత్రలో వస్తున్న తాజా చిత్రం గేమ్ ఛేంజర్. శంకర్ దర్శకత్వంలో వస్తున్న ఈ చిత్రం జనవరి 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఆర్ఆర్ఆర్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత రామ్ చరణ్ సినిమా వస్తుడటంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి.

### డాకు మహారాజ్

గేమ్ ఛేంజర్ వచ్చిన రెండు రోజులకే బాక్సాఫీస్ మీద దండయాత్ర చేయడానికి 'డాకు మహారాజ్' అంటూ వస్తున్నాడు బాలయ్య. బాలకృష్ణ హీరోగా రూపొందుతున్న ఈ యాక్షన్ డ్రామాలో శ్రద్ధా శ్రీనాథ్, ప్రగ్యా జైస్వాల్ కథానాయికలుగా నటిస్తుండగా.. 'వాల్తేరు వీరయ్య' సినిమాతో 2023 సంక్రాంతికి హిట్ అందుకున్న బాబీ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు.

### సంక్రాంతికి వస్తున్నాం

సంక్రాంతి రేసులో ఉన్న మరో పెద్ద సినిమా సంక్రాంతికి వస్తున్నాం. వెంకటేశ్‌కి ఎఫ్2, ఎఫ్ 3 వంటి సూపర్ హిట్లు అందించిన దర్శకుడు అనిల్ రావిపుడి మరోసారి జతకట్టిన విషయం తెలిసిందే. వీరిద్దరి కాంబోలో వస్తున్న చిత్రం సంక్రాంతికి వస్తున్నాం. మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్ కథానాయికలుగా నటిస్తున్నారు. ఈ చిత్రం జనవరి 14న ప్రేక్షకుల ముందుకు వస్తుంది. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ సినిమాపై ప్రేక్షకులలో భారీ అంచనాలు ఉన్నాయి.

ఇవే కాకుండా హిందీ నుంచి కంగనా రనౌత్ నటించిన 'ఎమర్జెన్సీ' సినిమాని జనవరి 17న తీసుకురాబోతుండగా.. సోనూసూద్ స్వీయ దర్శకత్వంలో వస్తున్న 'ఫతేహ్' జనవరి 10న రిలీజ్ కానుంది.




EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com